గృహలక్ష్మికి దరఖాస్తు గడువు పెంచాలి



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి: గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుకు గడువు పెంచాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సొంత ఇంటిస్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే పేదలు గృహలక్ష్మి పథకానికి ఈనెల 10లోపే దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గడువు విధించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మీసేవా కేంద్రాలు అందుబాటులో లేకపోవడం, సాంకేతిక కారణాలతో పనిచేయ కపోవడంతో ఈ గడువు సరిపోదన్నారు. కొందరు అర్హులు ఈ పథకానికి దూరమయ్యే ప్రమాదం ఉన్నదన్నారు. దరఖాస్తు గడువును మరో నెలరోజులకు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా ఈ పథకాన్ని అమలు చేయాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నదన్నారు. ఈ మొదటి విడత గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి మూడువేల ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ గైడ్‌లైన్స్‌లో పేర్కొన్న కొన్ని అంశాల వల్ల కొంతమంది అర్హులు దూరమవుతున్నారన్నారు. వేలాది ఫుడ్ సెక్యూరిటీ కార్డుల దరఖాస్తులను పరిష్కరించకుండా ప్రభుత్వం తనదగ్గర పెండింగ్లో పెట్టుకోవడంతో చాలామంది అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోతున్నార న్నారు.

ఏండ్ల తరబడి ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు, చిన్నచిన్న రేకుల రూములు వేసుకుని నివసిస్తున్న పేదలు 59 జీవో క్రింద ఇంటి స్థలాలు పొందారన్నారు. వారికి ప్రభుత్వం మొండిచేయి చూపడం సరికాద'న్నారు. ఎన్నికల ముందు డబుల్‌బెడ్రూం ఇండ్లకు రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి.. దాన్ని రూ.3లక్షలకు కుదించడంతో పేదలకు ఇంటి నిర్మాణం భారంగా మారనుందన్నారు.

నీలి విప్లవంతో.. మత్స్య సంపద

- ఉమ్మడి మెదక్ జిల్లాలో మత్స్య సంఘాల బలోపేతం
- కొత్త సభ్యుల చేరిక.. వృత్తి ద్వారా ఉపాధి
- వృత్తికి జీవం పోసిన ఉచిత చేప పిల్లల పథకం
- మెదక్‌లో 282, సిద్దిపేటలో 374, సంగారెడ్డిలో 210 సంఘాలు
- నిండిన 4,816 చెర్వులు, కుంటలు, రిజర్వాయర్లు

నీలి విప్లవంతో మత్స్య సంపదను పెంచే దిశగా అడుగులు పడుతున్నాయి. మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ, మత్స్య సహకార సంఘాలు, సభ్యుల పెంపుతో వృత్తికి జీవం పోషినట్లవుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా చెర్వులు, కుంటలు, రిజర్వాయర్లు నిండుకుండను తలపిస్తున్నాయి. జలాశయాల్లో చేపల పెంపకం ద్వారా మత్స్య కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పెరిగాయి. మార్కెటింగ్ సదుపాయం కూడా కల్పించడంతో వృత్తి లాభసాటిగా మారింది. ఏటా కోట్ల సంఖ్యల్లో చేపపిల్లల్ని జలాశయాల్లో వదులుతున్నారు. అవి ఏపుగా పెరగడంతో వృత్తిదారులకు గిట్టుబాటు ధరకు అమ్ముకునే అవకాశం కల్గింది.





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలో చిన్న పెద్ద జలాశయాలన్నీ నిండుకున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సిద్దిపేట, మెదక్ జిల్లాల పరిధిలోని వాగుల్లో వేసవిలోనూ గోదావరి జలాలు పరవళ్లు తొక్కాయి. ఇటీవల కురిసిన వర్షాలతో చెర్వులు, కుంటలు, జలాశయాలు నిండాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో 4816 చెర్వులు, కుంటలున్నాయి. సింగూరు, నల్లవాగు, నారింజ, రంగనాయకసాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, గౌరవెల్లి, హవేలీఘన్‌పూర్ ఆనకట్ట జలాశయాలున్నాయి. సిద్దిపేట జిల్లాలో 2131 చెర్వులు, నాలుగు రిజర్వాయర్లున్నాయి. వీటిల్లో చేపల పెంపకం చేసుకుని జీవం సాగిస్తున్న మత్స్య సహకార సంఘాలు 374 ఉన్నాయి. వీటిల్లో 32241 మంది మత్స్యకారులు సభ్యులుగా నమోదై ఉన్నారు. మెదక్ జిల్లాలో 1614 చెర్వులు, ఒక జలాశయముంది. వీటి పరిధిలో 282 మత్స్య సహకార సంఘాలున్నాయి. వీటిల్లో 17876 మంది మత్స్యకారులు సభ్యులుగా ఉన్నారు. సంగారెడ్డి జిల్లాలో 1971 చెర్వులు, మూడు జలాశయాలున్నాయి. ఇక్కడ కూడా 210 మత్స్య సహకార సంఘాలుండగా వీటిల్లో 16593 మంది మత్స్యకారులు సభ్యులుగా ఉన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 866 మత్స్య సహకార సంఘాలుండగా వాటిల్లో 66 వేలా 704 మంది మత్స్యకారులు సభ్యత్వం కల్గి ఉన్నారు.

ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా వృత్తికి జీవం

మిషన్‌కాకతీయ పథకం ద్వారా చెర్వులు, కుంటలకు జీవం పోషిన ప్రభుత్వం వాటిల్లో మత్స్య సంపదను సృష్టించేందుకు ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని చేపట్టింది. మెదక్ జిల్లాలోని చెర్వులు, రిజర్వాయర్లలో గతేడాది 4.30 కోట్ల చేప పిల్లల్ని వదిలారు. ఈ ఏడాది 5.40 కోట్ల చేప పిల్లల్ని వదిలి చేపల్ని పెంచేందుకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే కొంత మేరకు చేప పిల్లల్ని వదిలారు. కొత్త నీరు చేరినందున మిగతా చెర్వుల్లోనూ పిల్లల్ని వదిలేందుకు పిల్లల్ని సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశారు. 35 ఎంఎం నుంచి 40 ఎంఎం పరిమాణం గల చేప పిల్లల్ని చెర్వుల్లో వదులుతున్నారు. సిద్దిపేట జిల్లాలో జలాశయాలన్నీ నిండి ఉన్నాయి. చెర్వులు, కుంటలు, వాగుల్లోనూ నీరు నిండింది. దీంతో జిల్లా వ్యాప్తంగా 26.3 కోట్లా చేప పిల్లల్ని వదిలేందుకు ఏర్పాట్లు చేశారు. సంగారెడ్డి జిల్లాలో 3.61 కోట్ల చేప పిల్లల్ని చెర్వులు, కుంటలు, రిజర్వాయర్లలో వదులుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మత్స్య సంపదను పెంచేందుకు ఉచిత చేప పిల్లల పథకం ఎంతో దోహదపడుతుందని మత్స్యకారులు అభిప్రాయ పడుతున్నారు.

71 మహిళా సంఘాల్లో 3660 సభ్యురాళ్లు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మత్స్య వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్య కారులు లక్షల్లో ఉన్నారు. వీరంతా మత్స్య సహకార సంఘాలుగా ఏర్పడి చేపల పెంపకంతో ఉపాధి పొందుతున్నారు. మహిళా మత్స్యకారుల్ని కూడా ప్రోత్సహించేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 71 మహిళా మత్స్య సహకార సంఘాల్ని ఏర్పాటు చేశారు. సిద్దిపేట జిల్లాలో 38 మహిళా మత్స్య సహకార సంఘాలుండగా వీటిల్లో 1500 మంది సభ్యురాళ్లున్నారు. మెదక్ జిల్లాలో 19 మత్స్య మహిళా సహకార సంఘుల్లో 1200 మంది, సంగారెడ్డి జిల్లాలో 14 మత్స్య మహిళా సంఘాల్లో 960 మంది మహిళలు సభ్యురాళ్లుగా నమోదై ఉన్నారు. పురుషులు, మహిళలకు వేర్వేరుగా మత్స్య సహకార సంఘాల్ని ఏర్పాటు చేయడంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లైసెన్స్‌లు పొందిన మత్స్య మార్కెటింగ్ సహకార సంఘాలు కూడా ఏర్పడ్డాయి.

స్థానికంగానే చేప పిల్లల ఉత్పత్తి

చెర్వులు, జలాశయాల్లో ఏటా చేప పిల్లల్ని వదిలేందుకు అవసరమైన పిల్లల్ని ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి తెచ్చి పంపిణీ చేసేది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్థానికంగానే చేప పిల్లల్ని ఉత్పత్తి చేస్తున్నందున ఉపాధి అవకాశాలు పెరిగాయి. మెదక్ జిల్లాలో 4.20 కోట్ల మేరకు చేప పిల్లల్ని ఉత్పత్తి చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో కోటీ 10 లక్షల పిల్లలు, సిద్దిపేట జిల్లాలో 263.18 కోట్ల చేప పిల్లల ఉత్పత్తి కోసం ప్రతిపాదనలు పంపారు. ఆ మేరకు ఉత్పత్తి చేయడంతో పాటు స్థానికంగా పంపిణీ చేస్తున్నారు. వీటితో పాటు మత్స్యకారులకు ద్విచక్ర వాహనాలు, టాటా ఏసీ వాహనాలు సబ్సిడీపై సరఫరా చేశారు. కొత్త చెర్వుల నిర్మాణం, చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు, చేప మార్కెట్ల ఏర్పాటు కోసం కూడా ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుండంతో వృత్తిదారులు చేపల పెంపకం ఆసక్తి చూపుతున్నారు.

మత్స్యకారుల కోసం సంక్షేమ పథకాలు: రజిని, మత్స్యశాఖ అధికారి

మత్స్యకారు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుంది. ఉచిత చేప పిల్లల పంపిణీ, చెర్వుల నిర్మాణం, వాహనాలు, మార్కెట్ సదుపాయం, చేప పిల్లల ఉత్పత్తి కోసం రాయితీలు కల్పిస్తుంది. పథకాల్ని పారదర్శకంగా వృత్తిదారులకు అందేలా చూస్తున్నాం. మత్స్య సహకార సంఘాల్లో అవసరాన్ని బట్టి కొత్త సభ్యుల్ని చేర్చుకునేందుకు అవకాశం కల్పించాం.

జిల్లా	సంఘాలు	సభ్యులు
సిద్దిపేట	374	32241
మెదక్	282	17870
సంగారెడ్డి	210	16593
మొత్తం	866	66704

ప్రయివేటీకరణపై పోరాడిన సీఐటీయూనే గెలిపించండి



- ఉద్యోగ భద్రత, హక్కులు, సౌకర్యాలు సీఐటీయూతోనే సాధ్యం
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజయ్య

నవతెలంగాణ-రామచంద్రాపురం

భెల్‌లో జరుగనున్న కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూనే గెలిపించాలని కరపత్రాన్ని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీహెచ్ఈఎల్ ప్రయివేకరణ కాకుండా నిరంతరం పోరాడిన సంఘం సీఐటీయూనే అని అన్నారు. కార్మికుల సమస్యలన్నీ పరిష్కారం కావాలన్నా, ఉద్యోగ భద్రత, హక్కులు, సౌకర్యాలు కావాలన్నా సీఐటీయూనే గెలిపించాలని.. చుక్క గుర్తుకే ఓటు వేయాలని కోరారు. యాజమాన్యనికి అనుకూలంగా ఉండే కార్మిక సంఘాలను చిత్తుగా ఓడించాలన్నారు. భెల్‌లో ఒక్క అవకాశం సీఐటీయూకి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సబ్సిడీలు ఎత్తివేస్తే అధికార యూనియన్, ప్రతిపక్ష యూనియన్ ఏం చేయలేదన్నారు. ఆ విషయాన్ని కార్మికులకు ఎందుకు చెప్పలేదని, పోరాటం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. బిహెచ్ఈఎల్ కార్మికులకు ఇండ్లు సౌకర్యాలు, ఇల్లు కొత్తవి నిర్మించకపోవడం ఏంటి అన్నారు. అలాగే క్యాంటీన్ సబ్సిడీ ఎత్తివేసారని, దీనికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. అనేక సమస్యలు ఉన్నాయని, టౌన్ షిప్ లో కూడా అనేక సమస్యలు ఉన్నాయన్నారు. మంచినీళ్లు, రోడ్లు, పార్కులు ఎందుకు పట్టించుకోవడంలేదని, ఎందుకు అభివద్ధి చేయడం లేదన్నారు. కార్మికుల సమస్యలు ఏ ఒక్క సంఘానికి పట్టడం లేదని అందుకే మార్పు అవసరమన్నారు. ఈసారి మార్పు కార్మికులు చూపించాలని విజ్ఞప్తి చేశారు. 12వ తేదీన జరిగే ఎన్నికల్లో అత్యధిక ఓట్లు సీఐటీయూకే వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఈఎల్ యూనియన్ అధ్యక్షులు పెంటయ్య, నాయకులు శ్రీనివాస్, వీరస్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటాబందీ గ్రామ సేవకుడిని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు



నవతెలంగాణ-వట్‌పల్లి

సమస్యలను విన్నవించేందుకు కలెక్టర్ వద్దకు వెళ్తున్న ఓటాబందీ గ్రామ సేవకుడిని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టగా తీవ్ర గాయాలయ్యాయి. వివరా ల్లోకి వెళ్తే.. వట్‌పల్లి మండలం నుంచి సంగారెడ్డి కలెక్టరేట్‌కు ఓటాబందీ గ్రామ సేవకులు మంగళవారం తరలివెళ్తున్నారు. ఈ క్రమంలో అందోల్ శివారులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సమీపంలో టీవీఎస్ లూనాపై వెళ్తున్న వట్‌పల్లి మండలంలోని నిర్జప్ల గ్రామానికి చెందిన కొనింటి కిష్టయ్యను నారాయణఖేడ్ డిపోకు చెందిన టీఎస్15జెడ్0135 అనే ఆర్టీసీ బస్సు ఓవర్‌టేక్ చేయబోతూ బలంగా ఢీకొట్టింది. దీంతో కిష్టయ్య తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావం జరిగింది. పోలీసులు బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. కిష్టయ్యను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టనున్నట్టు జోగిపేట పోలీసులు తెలిపారు.

రేపటి ధర్నాను జయప్రదం చేయండి



నవ తెలంగాణ - సిద్దిపేట

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల ఎదుట తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనకర్ రెడ్డి కోరారు. స్థానిక శిశు మందిర్ లో జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి అధ్యక్షతన ధర్నా నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో విద్యారంగ సమస్యలు పరిష్కారం కొరకు ప్రయత్నం చేస్తే, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య పేద విద్యార్థులకు అందుతుందని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలు అనేక నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేసి ఉపాధ్యాయుల ఆర్థిక ఇబ్బందులను తొలగించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తపస్ ఆధ్వర్యంలో ఈ నెల 10న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని, 19న హైదరాబాదులో ధర్నా కార్యక్రమాము ఉంటుందని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మురళీధర్, జిల్లా గౌరవ అధ్యక్షులు రాఘవేంద్రరావు, రాష్ట్ర బాధ్యులు మహేందర్ రెడ్డి, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ కోసం స్పెషల్ కమిటీ



జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

రెండవ విడత గొర్రెల పంపిణీకి గొర్రెల కొనుగోలు కోసం స్పెషల్ కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పశుసంవర్ధకశాఖ, 3వ స్పెషల్ కమిటీ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత గొర్రెల పంపిణీ కోసం జిల్లా అధికారులతో కూడిన 3వ స్పెషల్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 3వ కమిటీ వారం రోజుల పాటు కొనుగోలు కేంద్రాలలో ఉంటారన్నారు. ప్రభుత్వం సమకూర్చిన వాహనంలో జిల్లా స్పెషల్ అధికారి, అసిస్టెంట్, లబ్ధిదారుడు, డ్రైవర్, స్టేట్ నుండి ఇద్దరు వెటర్నరీ డాక్టర్ అందరూ కలిసి గొర్రెలను నిబంధనలకు అనుగుణంగా ఎంపిక చేసుకుని జాగ్రత్తగా తీసుకుని వచ్చి లబ్దిదారునికి అందజేయాలని తెలిపారు. ఈ లాబ్ పోర్టర్ రిజిస్ట్రేషన్‌లో పేర్లు వచ్చిన వాళ్లనే పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. తెలంగాణ గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ జారీ చేసిన పుస్తకంలోని అంశాలను అధికారులు అర్థం చేసుకుని గొర్రెల పంపిణీ ఎలా చేయాలో క్షుష్టంగా తెలుసుకుని జిల్లాలో అనుకున్న లక్ష్యంవారీగా పంపిణీ చేయాలన్నారు. అధికారులకు ఎవైనా సందేశాలు వచ్చిన జిల్లా పశుసంవర్ధకశాఖ శాఖలో హెల్ప్ సెంటర్‌కి కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధకశాఖ జెడి జగత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

వంద రోజులు.. వందోట్లు



నవతెలంగాణ-బెజ్జంకి

ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి.. తెలంగాణ రాష్ట్ర సాధన లో కీలకపాత్ర పోషించి.. రాష్ట్ర ప్రజల ఆదరణతో అంచెలంచెలుగా ఎదిగి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఇతర పార్టీలకు దీటుగా పరిపాలన సాగిస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, వంద రోజులు.. వందోట్ల బెజ్జంకి బీఆర్ఎస్ ప్రణాళికను రాష్ట్ర వ్యాప్త అమలు చేసే ప్రతిపాధకు ప్రత్యేక చొరవ చూపుతామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి వినోద్ కుమార్ మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్‌తో కలిసి హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేలా నిరంతరం కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లాధ్యక్షుడు జీవీ రామకృష్ణ రావు, చేరికల కమిటీ చైర్మన్ చింతకింది శ్రీనివాస్ గుప్తా మాట్లాడారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేయగా పాలకవర్గ సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఎంపీపీ నిర్మల,జెడ్పీటీసీ కనగండ్ల కవిత,బీఆర్ఎస్ జిల్లాధ్యక్షుడు జీవీ రామకృష్ణ రావు,ఇల్లంతకుంట, గన్నేరువరం మండలాల జెడ్పీటీసీలు సిద్ధం వేణు,రవీందర్ రెడ్డి,ఎఎంసీ చైర్మన్ చంద్రకళ, సర్పంచులు మంజుల,లక్ష్మి పాల్గొన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పర్యటనను అడ్డుకునేందుకు సీపీఐ నాయకుల యత్నించారు. సీపీఐ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లాధ్యక్షుడు సంగెం మధు,రొడ్డ చరణ్,దొంతరవేణీ మహేశ్ తదితరులున్నారు.

రేషన్ డీలర్ల సంక్షేమానికి ప్రాధాన్యత



రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ - మెదక్

దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్ల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం గౌరవ అధ్యక్షురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం నాయకులతో కలిసి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మం త్రి హరీశ్‌రావు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, రాష్ట్ర డీలర్ల సంఘం గౌరవ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ డీలర్లతో జరిపిన చర్చలు సఫలమయ్యాయని, 30 వరకు ఉన్న రేషన్ డీలర్ల డిమాండ్లు అన్నింటినీ పరిష్కరించినట్లు తెలిపారు. డీలర్లకు గతంలో క్వింటాలుకు రూ.70 కమిషన్ ఉండగా, దానిని రెట్టింపు చేసి రూ.140 కమిషన్ ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. డీలర్లకు ఆరోగ్య కార్డులు జారీ చేసి రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందించనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ డీలర్ల డిమాండ్లను సంపూర్ణంగా పరిష్కరించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు, రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కు డిప్యూటీ స్పీకర్ పద్మారావు కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో రేషన్ డీలర్ల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



- ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవి కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవి కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డికి వినతి పత్రం అందజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచే రవాణా రంగంలో పని చేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 20 లక్షల మందికిపైగా కార్మికులు రవాణా రంగంలో పని చేస్తున్నారని తెలిపారు. పెరిగిన ఇన్సూరెన్స్ ధరలను తగ్గించాలన్నారు. అర్హులైన వారికి ఇంటి స్థలం ఇచ్చి నిర్మించాలన్నారు. యాక్సిడెంట్ బీమా రూ.ఐదు లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచాలన్నారు. నూతన మోటారు వాహన చట్టం 2019 కార్మికులకు తీవ్ర నష్టం చేసే విధంగా ఉన్నదన్నారు. దీన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మండల భాస్కర్, జిల్లా సహాయ కార్యదర్శి గంధాల బాలు, నాయకులు అంజి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నంగునూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వైయస్సార్ టీపీ మండల కన్వీనర్ ఎం.డి. ఇమ్రాన్ డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు గత నెల రోజులుగా వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మెను కొనసాగించడం వల్ల గ్రామాల్లో చెత్త చెదారం పెరిగి దుర్గంధం వ్యాప్తి చెందుతున్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు బడె అశోక్, బడుగు సదానందం, గోనెపల్లి శ్రీనివాస్ గౌడ్, పాలెపు కనకయ్య గౌడ్, కె. సత్తిరెడ్డి, వి.రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి లబ్ధిదారులను గ్రామసభలలో ఎంపిక చేయాలి



నవతెలంగాణ-చేర్యాల

ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకం అసలైన లబ్ధిదారులను గుర్తించడానికి గ్రామ సభలలో ఎంపిక చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ లేకపోవడంతో కార్యాలయ టైపిస్ట్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్, చిలుక యాదగిరి,పార్టీ మండల కమిటీ సభ్యుడు దర్శనం రమేష్, మల్లేశం, సీత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వరుస చోరీలతో రైతుల బెంబేలు

నవతెలంగాణ- కొల్చారం

రెండు రోజులుగా వరుస చోరీలు జరుగుతుండడంతో రైతులు బెంబేలెత్తుతున్నారు. చోరీ ఘటన మండల పరిధిలోని వైమాందాపూర్ గ్రామ శివారులో మంగళవారం చోటు చేసుకుంది. సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి, బాధిత రైతులు మాట్లాడుతూ రెండు రోజులుగా గ్రామ శివారులోని వ్యవసాయ బోరు మోటార్ల కేబుల్ వైర్లను గుర్తుతెలియని దుండగులు దొంగిలించినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన బాధిత రైతులు బర్దిపురం నర్సింహులు, కిష్టయ్య, మల్లేశం, నాయికోటి లక్ష్మణ్ రావు, ఎలకుర్తి బీరప్పతో పాటు మరికొంత మంది రైతుల కేబుల్ వైర్లను అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు చోరీ చేసినట్లు తెలిపారు. కొల్చారం పోలిస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

బిడ్డకు తల్లి పాలే శ్రేయస్కరం



నవ తెలంగాణ రాయపోల్

బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు శిశువుకు ఎంతో పౌష్టిక ఆహారమని, డబ్బా పాలు వద్దని, తల్లి పాలే శిశువుకు శ్రేయస్కరమని అనాజీపూర్ సర్పంచ్ ఏనుముల శోభరాణి అన్నారు. రాయపోల్ మండలం అనాజీ పూర్ గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్, అంగన్వాడి టీచర్లు సరస్వతి, మంజుల, ఆశ కార్యకర్తలు, ఆయాలు, గర్భిణీ బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణంలో మంగళవారం హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ నరేష్ కుమార్, చేర్యాల సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ భాస్కర్ రెడ్డి, కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు, మద్దూర్ ఏఎస్ఐ జగదీశ్వర్,ఆర్ఏఎఫ్ ఇన్స్పెక్టర్లు డీఎస్ మస్కర్, వి. ఏ. రావు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, చేర్యాల సర్కిల్ పోలీస్ సిబ్బంది 75 పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యంలోను సిద్దిపేట ఆదర్శం

నవతెలంగాణ-నంగునూరు: మహిళల ఆరోగ్యం లోను సిద్దిపేట ఆదర్శంగా ఉందని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ తెలిపారు. మంగళవారం నంగునూరు మండలం గట్లమల్యాల, అక్కెనపల్లి, రాంపూర్ గ్రామాల్లో రుతుప్రేమపై మహిళలకు అవగాహన కల్పించారు. సర్పంచ్లు తిప్పని రమేష్, శ్రీమంతుల వెంకటేశం, ఆనగోని లక్ష్మీల అధ్యక్షత వహించారు. అక్కెన పల్లి గ్రామంలో డాక్టర్ శాంతితో కలిసి వారు మాట్లాడుతూ రుతుప్రేమతో మహిళలకు డబ్బు ఆదా, ఆరోగ్య రక్షణ దోహద పడుతుందన్నారు. మహిళలు, యువతుల వ్యక్తిగత పరిశుభ్ర పరమైన, హానికర వ్యర్థాలు వెలువడని పరిసరాల అవగాహన సదస్సు, ఋతుస్రావ కప్పులు, బట్ట ప్యాడ్స్ ఉచిత పంపిణీ అందజేయడం జరుగుతుందన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీ తడిసిన ఉమా, సిద్దిపేట కౌన్సిలర్ దీప్తి నాగరాజు, వైస్ ఎంపీపీ కర్ణకంటి రేణుక వేణుగోపాల్, డీపీఓ దేవికి దేవి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం సిబ్బందిని రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ - మెదక్

తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) కింద పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు సంక్షణ కేంద్రంలో సూపరింటెండెంట్ పిసి శేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి జిల్లా ఎన్ హెచ్ ఎం ఉద్యోగ సంఘము జిల్లా అధ్యక్షుడు బిట్ల ప్రీతం, సిబ్బంది ముజాఫర్, బాల ప్రసాద్, బాలమని, అనిత, చైతన్య, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అండతోనే మణిపూర్, హర్యానాల్లో అల్లర్లు

దుబ్బాకలో సీపీఐ (ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ- దుబ్బాక

కేంద్రంలోని బీజేపీ సర్కార్ అండతోనే మణిపూర్, హర్యానాల్లో మత ఘర్షణలు, అల్లర్లు రగులుతున్నాయని, మత ఘర్షణలను కట్టడి చేయడంలో బీజేపీ సర్కార్ విఫలమైందని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ విమర్శించారు. ఢిల్లీ బిల్లు, అటవీ సంరక్షణ చట్ట బిల్లును మార్చడం వంటివి అడ్డదారిన ఆమోదించుకున్నారని మండిపడ్డారు. మంగళవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆ పార్టీ దుబ్బాక ప్రాంత ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్ మాట్లాడుతూ మణిపూర్, హర్యానాల్లో జరుగుతున్న మారణకాండ కేంద్రంలో, ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ డబుల్ ఇంజన్ సర్కారీ అండదండలతోనే జరుగుతోందన్నారు. మణిపూర్ అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ ధనవంతులకు దోచిపెట్టాలన్న కుట్రలో భాగంగానే ఈ మారణ హెూమానికి నాంది లేపారని విమర్శించారు. సభ్య సమాజం సిగ్గుపడేలా అనాగరికంగా మహిళల్ని నగ్నంగా ఊరేగించడం, హత్యలు చేయడం దుర్మార్గమన్నారు. మణిపూర్‌లో శాంతిభద్రతలను అదుపు చేయడంలో కేంద్రంలోని బీజేపీ, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఆ రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న మారణకాండను వెంటనే నిర్మూలించి శాంతి భద్రతలను అదుపు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో అడ్డదారిన అడవుల సంరక్షణ చట్టాన్ని మారుస్తూ బిల్లు తేవడం, ఇటు ఢిల్లీ ప్రభుత్వంపై ఢిల్లీ బిల్లును ఆమోదం చేసుకోవడం కోసం ఈ అల్లర్లు మత ఘర్షణల నుంచి దేశ ప్రజల దృష్టిమరల్చడం కోసమేనని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా మతకల్లోలాలు, ఘర్షణలు సృష్టించే దుర్బుద్ధి బీజేపీకే ఉందని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు మరీ ముఖ్యంగా టమాటా రేటు రూ.300 వరకు పెరగడం ఈ కేంద్ర ప్రభుత్వ అసమర్థత వల్లేనని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తన విధానం మార్చుకోవాలని లేకుంటే రాబోవు రోజుల్లో దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్,జిల్లా కమిటీ సభ్యులు సింగిరెడ్డి నవీన,సాదిక్, కొంపెల్లి.భాస్కర్,అంజయ్య, వెంకటి,ఎల్లయ్య,బత్తుల రాజు, బండారి మహేష్,పలువురు పాల్గొన్నారు.





మణిపూర్ అల్లర్లకు నిరసనగా శాంతి ర్యాలీ

నవతెలంగాణ-చేర్యాల: మణిపూర్‌లో మహిళాపై జరుగుతున్న పాశవిక దాడులను నిరసిస్తూ మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు క్రిస్టియన్స్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి సీపీఐ(ఎం),సీపీఐ, బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మణిపూర్ లో మహిళ పై జరుగుతున్న దాడులను వెంటనే ఆదుపుచేసి దోశులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఏ పార్టీలకు సంబంధం లేకుండా కేవలం మహిళాపై జరుగుతున్న పాశివిక దాడులకు నిరసనగా శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నామని క్రిస్టియన్స్ నాయకులు తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ నాయకుడు బి రెడ్డి ఇన్నారెడ్డి,సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఉడుముల భాస్కర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, అంకుగారి శ్రీధర్ రెడ్డి, శివగారి అంజయ్య, మాజీ జెడ్పిటిసి దాసరి కళావతి, కొంగరి వెంకట మావో తదితరులు పాల్గొన్నారు.

అడవి పంది దాడిలో మొక్కజొన్న పంట నష్టం



నవతెలంగాణ - నిజాంపేట

మండల పరిధిలోని నంది గామ గ్రామానికి చెందిన రైతు ఎడ్ల మల్లారెడ్డి అతనికి చెందిన 30 గుంటల భూమిలో మొక్కజొన్న సాగు చేశారు. సోమవారం అర్ధరాత్రి అడవి పందుల దాడికి మొక్కజొన్న పంట తీవ్రంగా నష్టం చేశాయి. అధికారులు స్పందించి నష్టపరిహారం ఇప్పించాలని రైతు వేడుకుంటున్నాడు.

శిక్షణా తరగతులను తిలకించిన డీఈఓ



నవతెలంగాణ రామచంద్రాపురం

రామచంద్రాపురంలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ ఓరియంటేషన్ తరగతులను మంగళవారం డీఈఓ వెంకటేశ్వర్లు తిలకించారు. ఆగస్టు 2 నుంచి 8వ తేదీ వరకు తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులలో ప్రాథమిక ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. చివరి రోజు ముగింపు కార్యక్రమానికి డిఇఓ వెంకటే శ్వర్లు హాజరై కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి బోధన అందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే మన జిల్లాకు ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ జెమినీ కుమారి డిఈఓను ఘనంగా సన్మానించారు.

తన్వీర్‌ను సన్మానించిన మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మెన్ తన్వీర్ పుట్టినరోజు సందర్భంగా మంత్రి తన్నీరు హరీశ్‌రావు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో తన్వీర్‌ను పూలమాల, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పార్టీ నిబంధనలకు కట్టుబడి ఉన్న కార్యకర్తలు, నాయకులకు పార్టీ ఎల్లవేళా అండగా ఉండి.. తోడ్పాటును అందిస్తుందన్నారు. మహమ్మద్ తన్వీర్ తన తండ్రి కీర్తిశేషులు మహమ్మద్ ఫరీదోద్దీన్ బాటలో కొనసాగి అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయ కులు నామ రవి కిరణ్, నర్సింహారెడ్డి, యాకూబ్, అబ్దుల్లా, బిజీ సందీప్, కిషన్, హనుమాన్ జవేద్, రాములు నేత, బాల్రెడ్డి మహమ్మద్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణ యాదవ్‌ను సన్మానించిన తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ జహీరాబాద్ మండలాధ్యక్షుడిగా ఎన్నికైన తట్టు నారాయణ యాదవును పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మహ మ్మద్ తన్వీర్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తన్వీర్ మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావు, ఎంపీ బిబి పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావులు ఎంతో నమ్మకంతో మండలా ధ్యక్షుడి బాధ్యతలు అప్పగించారని.. కాబట్టి పార్టీకి, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రజా సేవతో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా గొల్ల కురుమ అధ్యక్షులు రమేష్ బాబు, మాజీ ఆత్మ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గొని శివకుమార్, శ్రీకాంత్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ యేసు రత్నం ,సర్పంచులు రాజు, కరణ్ రాజ్ మాజీ కౌన్సిలర సతీష్ సెట్, మాజీ సర్పంచ్ కిషన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మండలంలోని హంగిర్గ-కె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు వారు తెలిపారు. చేరిన వారిలో గ్రామ వార్డు సభ్యులు తులసిరాం, రాజు, నాయకులు బిక్కునాయక్, ప్రకాష్, సంజీవ్, పిరప్ప, ఏషప్ప, నవీన్ సోనాలి, సుక్కు, తుకారాం, శ్యామ్ దాస్, మోతిరాం, నగేష్, శివరాం, తిపన్న, కంటెప్ప తదితరులు ఉన్నారు.



ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన రేషన్ డీలర్లు

నవతెలంగాణ-న్యాల్‌కల్

రేషన్ డీలర్లకు కమిషన్ పెంచడం పట్ల మండల రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. రేషన్ డీలర్ల సమస్యలపై రాష్ట్ర రేషన్ డీలర్ల జేఏసీ నాయకులతో రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం జరిపిన చర్చల్లో న్యాల్‌కల్ మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు బి.పాండురంగారెడ్డి పాల్గొన్నారు. కాగా డీలర్లకు కమిషన్‌ను క్వింటాల్ రూ.140కి, పెంచడం, ఆథరైజేషన్ 2 నుంచి 5 ఏండ్ల వరకు పెంపు, డీలర్లకు రూ.5 లక్షల బీమా సౌకర్యం, హెల్త్ కార్డులు ఇవ్వడం పట్ల మండల రేషన్ డీలర్ల తరపున పాండురంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేదలకు గొప్ప వరం

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆడపిల్ల పెళ్లి అనగానే ఆర్థిక భారంతో కృంగిపోయే పేద తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లు గొప్ప వరంగా మారాయాని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని బండ్లగూడలో జిహెచ్ఎంసి వార్డు కార్యాలయంలో పటాన్‌చెరు నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మెట్టు మాట్లాడుతూ.. నిరుపేద తల్లిదండ్రులు తమ ఆడబిడ్డల పెండ్లి కోసం ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో తోడ్పాటు అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అఫ్జల్, బండ్ల గూడ అధ్యకులు గోపాల్, స్థానిక నాయకులు పట్టణ పెద్దలు,నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



కలుపు తీసే, ఎరువులు వేసే పరికరాలపై అవగాహన

నవతెలంగాణ-సంగారెడ్డి

పసల్వాది గ్రామంలోని పత్తి, వరి పొలాలను డాట్ సెంటర్ సంగుపేట శాస్త్రవేత్త సరిత, మండల వ్యవసాయ అధికారి ప్రసాద్‌లు మంగళవారం సందర్శించి.. రైతులకు వరిలో కొనలు తుంచడం, పత్తిలో కలుపు తీసే, ఎరువులు వేసే పరికరాలపై అవగాహన కల్పించారు. వరిలో కొనలు తుంచడం ద్వారా కాండం తులుచు పురుగు (శిగ పురుగు) ఉధృతిని తగ్గించవచ్చునని.. అదేవిధంగా ఖాళీబాటలు తీయడం ద్వారా సుడిదోమను రాకుండా నివారించుకోవచ్చునన్నారు. అదేవిధంగా నారు నాటిన 15-20 రోజులలోపు గుళికలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంది అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కళాశాల వారు రూపొందించిన పరికరాలను ఆ కళాశాల విద్యార్థులతో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎరువులు వేసే పరికరంతో కూలిల సమస్యను అధిగమించవచ్చు అన్నారు. ఎరువులు పంట మీద పడకుండా నివారించవచ్చని తెలిపారు. కలుపుతీత యంత్రాలను రైతు పొలంలో పద్ధతి ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్, విద్యార్థులు రైతు సంఘం సమన్వయకర్త సాయన్న ఇతర గ్రామ రైతులు పాల్గొన్నారు.

నేడు హత్నూర గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం

నవతెలంగాణ-హత్నూర

మండల కేంద్రమైన హత్నూరలో నేడు పంచాయతీ భవన ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మెన్ సునీత లక్ష్మారెడ్డి హాజరవుతారని సర్పంచ్ వీరస్వామి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు పగులుతోంది





- నాసిరకం పనులే కారణమా?
- లోపిస్తున్న అధికారుల పర్యవేక్షణ
- రోడ్డు వేసిన నెలలలోపే పగుళ్లు
- ఇక్కట్లు పడుతున్న ప్రజలు

నవతెలంగాణ-ఝరాసంగం

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని కుప్పన గర్ టు మిర్జాపూర్(బి) రోడ్డుకు గత ఆరు నెలల క్రితం కుప్ప నగర్ నుండి రెండు కిలోమీటర్ల దూరంలో బీటీ రోడ్డు పను లు చేపట్టారు. వేసిన కొన్ని రోజులకే రోడ్డుపై పగుళ్లు ఏర్పడ్డా యి. లక్షల రూపాయలు వెచ్చించి ఆర్అండ్‌బి శాఖ వేస్తున్న రోడ్లన్నీ కొన్నాళ్లకే ధ్వంసమవుతున్నాయి. పగుళ్లు పడుతున్న రోడ్లను చూస్తుంటే పనుల్లో నాణ్యత ఎంత మేరకు ఉందో స్పష్టంగా కనిపిస్తున్నదని స్థానికులు మండిపడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం ఒక ఎత్తైతే, నాసిరకమైన పనులతో పూర్తయిన రోడ్లన్నీ కొద్ది నెలల్లోనే పగుళ్లు ఏర్పడి బీటీ తొలగిపోయి గుంతలుగా మారుతున్నాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో సిద్దాపూర్ టు ఝరాసంగం గ్రామం వరకు వేసిన రోడ్లు సైతం వేసిన మూడు నెలలకే బీటీ తొలగిపోయి అధ్వానంగా మారాయి. మొక్కుబడిగా గోతుల్లో ఎర్ర మట్టి నింపి ప్రయాణికులకు తాత్కాలిక ఉపశమనం కల్పించారు. నెల రోజుల క్రితం ప్రారంభించిన రోడ్డు పనులు సైతం మధ్యలోనే ఆపేశారు. కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై నాసిరకమైన పనులు చేపట్టినా.. సంబంధిత శాఖ అధికారులు తమకు ఏమాత్రం సంబంధం లేనట్టు వ్యవహరించడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క రోడ్డు సామర్థ్యానికి మించి అతి భారీ వాహనాలు తిరుగుతున్నా.. సంబంధిత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

భారీ వాహనాలు తిరగడం వల్లనే పగుళ్లు

భారీ వాహనాలు తిరగడం వల్లనే ఈ రోడ్లన్నీ త్వరగా పాడవుతున్నాయి. ఈ రోడ్డు సామర్థ్యం ఎనిమిది నుంచి పది టన్నుల వాహనాలు తిరిగేందుకు మాత్రమే పరిమితి ఉంటుంది. ఆ పైన సామర్థ్యం ఉన్న వాహనాలు నడిపేందుకు వీలు ఉండదు. రోడ్డును పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. పరిమితిని మించి హెవీ వెహికిల్స్ తిరిగితే చర్యలు తీసుకుంటాం.

– సంధ్య, ఆర్అండ్‌బి ఏఈ ఝరాసంగం



ప్రతీ దళిత కుటుంబానికి దళితబంధు ఇవ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రతీ దళిత కుటుంబానికి దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దళితబంధు సాధన సమితి జిల్లా కన్వీనర్ పోలీస్ రామచందర్ ఆధ్వర్యంలో కల్హేర్ మండలంలోని బీబీపేట గ్రామానికి చెందిన యువకులు, మహిళలు పెద్ద ఎత్తున కలెక్టరేట్ వద్ద మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం డీఆర్ఓ నగేష్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్ర మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులకు అనుకూలంగా ఉన్నవారికి దళితబంధు ఒక్కో ఇంటిలో 4 చొప్పున ఇచ్చి.. అర్హులైన వారికి ఇవ్వడం లేదన్నారు. నాయకులను ప్రశ్నిస్తే 'మాకు మీ ఓట్లు అక్కర్లేదు' అని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలందరికి దళితబంధు బేషరతుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సురేష్, సాయిలు, శ్రీకాంత్, సుధాకర్, సాయిలు, జయమ్మ, గంగమ్మ, చెంద్ర మ్మ, స్వరూప, కేశవ్వా, గంగమ్మ, సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

నవతెలంగాణ-రామచంద్రాపురం

భారతినగర్ డివిజన్‌లోని వార్డు కార్యాలయంలో మంగళవారం కళ్యాణ లక్ష్మి చెక్కులను కార్పొరేటర్ సింధు ఆదర్శరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం కళ్యాణ లక్ష్మి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింద న్నారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. భారతినగర్ డివిజన్‌కు చెందిన 22 మంది లబ్ధిదారులకు నేడు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశామన్నారు. అనంతరం ఆర్ఐ శ్రీకాంత్ ప్రజలకు రాబోయే ఎన్నికల్లో ఈవీఎం ద్వారా ఓటు హక్కు ఎలా వినియోగి ంచుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప కమీషనర్ సురేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, నాయకులు ఆదర్శ్ రెడ్డి, నారాయ ణరెడ్డి, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యం అని జిల్లా ఎస్పీ రమణ కుమార్ పేర్కొన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలనీ ఎన్‌సిఓఆర్‌డి కో-ఆర్డినేషన్ మీటింగ్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం సంగారెడ్డిలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో అదనపు కలెక్టర్ ఆర్.డి.మాధురి, జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్‌లు మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నార్కోటిక్ అనేది నేడు దేశాన్ని పట్టి పీడిస్తున్న పెద్ద సమస్య అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో గంజాయి, ఓపీఎం వంటి మాదకద్రవ్యాల వినియోగాన్ని, రవాణాను అరికట్టాలని సూచించారు. గంజాయి సాగును నివారించాలంటే గ్రామస్థాయి అధికారి నుంచి.. పై అధికారి వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఒక గ్రామంలో గంజాయి సాగు చేస్తున్నారంటే ఆ గ్రామ అధికారులందరూ బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. తమ పరిధిలో ఎక్కడైనా గంజాయి సాగు చేస్తున్నారా, సారాయి కాస్తున్నారా అని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు గుర్తించాలన్నారు. తమ పరిధిలో రైతులెవరైనా గంజాయి సాగు కోసం కరెంటు వాడుతున్నారా అని విద్యుత్ శాఖ గుర్తించాలన్నారు. రైతులు గంజాయి సాగు చేస్తే.. వారి భూమిని సీజ్ చేసి ప్రభుత్వానికి అప్పగించడంతో పాటు వారికి ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని సంక్షేమ పథకాలను నిలిపివేయడం జరుగుతుందన్నారు. మెడికల్ షాప్‌లలో ప్రభుత్వ ఆమోదం ఉన్న డ్రగ్ అమ్ముతున్నారా లేక ప్రభుత్వ నిషేధిత, అనుమతులు లేని డ్రగ్స్ అమ్ముతున్నారా అని హెల్త్ డిపార్ట్మెంట్ వారు చూడాలన్నారు. ఎవరైనా అనుమతులు, నిషేధిత డ్రగ్స్ అమ్మినట్టైతే అట్టి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవా లన్నారు. స్కూల్స్, కళాశాలల పరిసర ప్రాంతాల్లో వివిధ రూపాల్లో డ్రగ్ వంటివి అమ్ముతున్నారా?.. విద్యార్థులెవరైనా మాదకద్రవ్యాలకు బానిసలౌతున్నారా అని విద్యాశాఖ చూడాలన్నారు. అలాంటి వారెవరైనా ఉన్నట్టైతే పోలీసు శాఖకు సమాచారం అందిచాలని అన్నారు. సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ గడిచిన రెండేండ్లలో 4124.4 కిలోల ఎండు గంజాయిని సీజ్ చేయడంతో పాటు 1450 గంజాయి మొక్కలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసు శాఖ ఎల్లవేలల అన్ని శాఖలకు సహాయ సహకారాలు అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ గాయత్రి, డీఆర్ఓ నగేష్, డీఎంఅండ్‌హెచ్ఓ గాయత్రి దేవి, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ ప్రసాద్, ఎఫ్ఆర్ఓ చంద్ర శేఖర, జెడ్పి సీఈవో ఎల్లయ్య, డ్రగ్ ఇన్స్పెక్టర్ రవికిరణ్ రెడ్డి, సంగారెడ్డి జోన్, జానయ్య అసిస్టెంట్ కమిషనర్ జీఎస్టీ, వెంకటేశం సెక్టోరల్ ఆఫీసర్, సంగారెడ్డి డీఎస్పీ రమేష్ కుమార్, జహీరాబాద్ డీఎస్పీ రఘు, పటాన్‌చెరు డీఎస్పీ పురుషోత్తం, నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్‌లు రమేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 11 నుంచి 13 వరకు గీతంలో అంతర్జాతీయ సదస్సు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 11-13 తేదీల్లో 'ఘనీభవించిన పదార్థ భౌతిక శాస్త్రంలో పురోగతి' అనే అంశంపై మూడ్రోజుల అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నట్టు మంగళవారం వెల్లడించారు. ఆధునిక ఘనీభవించిన పదార్థ భౌతిక శాస్త్రంలో ముఖ్యమైన తాజా పరిణామాలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నిపుణులు ఒకరికొకరు తెలియజేసుకునే క్రియాశీల వేదికను అందించడం, ప్రస్తుత పరిశోధనలోని ఆసక్తికర అంశాలు, వినూత్న ఆలోచనలను పరస్పరం మార్పిడి చేసుకోవడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యమన్నారు. ఘనీభవించిన పదార్థ పరిశోధనలో భవిష్యత్తు పోకడలపై దృక్పథాన్ని అందిస్తుందని, సంభావ్య సహకారాన్ని పెంపొందించే అవకాశాలను శోధించేలా ఈ సదస్సు ప్రేరేపిస్తుందన్నారు. అనుభవజ్ఞుల స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు ఉంటాయని, యువ శాస్త్రవేత్తల గోడ పత్రికల ప్రదర్శన (పోస్టర్ ప్రెజెంటేషన్) కూడా ఉంటుందన్నారు. ఈ సదస్సులో పత్ర సమర్పణ ఆగస్టు 25వ తేదీలోగా చేయొచ్చని, నాణ్యమైన పరిశోధనా పత్రాలను ఎంపిక చేసి క్షుణ్ణంగా సమీక్షించిన ప్రొసీడింగ్‌లో ప్రచురిస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు https://forms.gle/sJkeDxwwpUjfsoCk9 లింక్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం సదస్సు నిర్వాహకుడు డాక్టర్ ఐవీ సుబ్బారెడ్డి 9618177690ని సంప్రదించాలని, icacmp 2023@gitam.eduకుఈ-మెయిల్ చేయాలని, లేదా www.gitam.edu/ICACMP2023 సందర్శించాలన్నారు.

గ్రామసభల ద్వారానే దళితబంధుకు ఎంపిక చేయాలి

- రాజకీయాలకతీతంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు



నవతెలంగాణ-సదాశివపేట

గ్రామ సభల ద్వారానే దళితబంధు లబ్ధిదారులను ఎంపిక చేయాలని, రాజకీయాలకు అతీతంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కమిటీ సమావేశాన్ని రమేష్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జయరాజు హాజరై మాట్లాడారు. దళితబంధు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా లేకపోవడంతో పైరవీలు, కమీషన్లకు తావిస్తున్నదన్నారు. దీంతో అసలైన లబ్ధిదారుల ఎంపిక జరగడం లేదన్నారు. ఎమ్మెల్యేల ఒత్తిడి, రాజకీయ కారణాలతో అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేయడంతో నిజమైన అర్హులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నారు. ఈ పథకంలో అవినీతి, అక్రమాలకు తావులేకుండా.. లబ్ధిదారుల ఎంపికకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించాలని, రాజకీయాలకతీతంగా గ్రామసభల ద్వారా వాస్తవ లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సదాశివపేట్ ఏరియా కార్యదర్శి ప్రవీణ్, యాదవ రెడ్డి భూషణం, ఏసోబు, రమేష్ గౌడ్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' దరఖాస్తు గడువును పొడగించాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవానికి కేవలం మూడ్రోజుల సమయం సరిపోదని.. గడువు తేదీని పొడగించాలని సీపీఐ(ఎం) పటాన్‌చెరు ఏరియా కమిటీ నాయకులు బి.నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉప తహసీల్దార్ రాములుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గృహ లక్ష్మి పథకం అమలు కోసం మున్సిపల్, గ్రామాల్లో అధికారులకు వెంటనే తగిన సూచనలు చేసి అమలు చేయాలన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చివరి తేదీ ఈనెల10 అని ప్రకటించారని.. అయితే కులం, ఆదాయం ధృవీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగే సరికి వున్న సమయం కాస్త అయిపోతుందని వాపోయారు. చివరి తేదీ ఈనెల చివరికి పొడిగించాలన్నారు. దరఖాస్తు ఫారాలు ఎక్కడ దొరుకుతాయో కూడా ప్రజలకు తెలియడం లేదనారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తహసీల్దార్లు బదిలీలు అవ్వటం తో.. ధృవీకరణ పత్రాల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. కనీసం గ్రామాల్లో గృహ లక్ష్మి పథకం అమలు కోసం ఎలాంటి చాటింపులు చేయలేదన్నారు. గృహ లక్ష్మి పథకం అమలు కోసం గ్రామాల్లో తగిన సూచనలు చేస్తూ ప్రజల్లో అవగాహన తీసుకు రావాలన్నారు, దానితోపాటు గడువు సమయం పెంచాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నారాయణ, నగేష్, రవి, నర్సింగరావు, శ్రీనివాస్, వీరయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మున్సిపల్ కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలనే పలు రకాల డిమాండ్‌లతో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ.. సంగారెడ్డి మున్సిపల్‌లో కార్మికుల సంక్షేమాన్ని కమిషనర్ మరిచారన్నారు. కనీసం కార్మికుల సమస్యలు కూడా వినకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. కాగా మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, 11వ పిఆర్సి చైర్మెన్ సిఫారసు ప్రకారం రూ.19,000, రూ.22,900, రూ.31,040లను కనీస వేతనాలుగా నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ.25 లక్షల ఇన్సురెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, కార్మికులందరికి డబుల్ బెడురూం ఇండ్లు కేటాయించాలన్నారు.మున్సిపల్ కార్మికుల పర్మినెంట్ విషయంలో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని ప్రకటించకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు సువర్ణ, వేణు, మల్లేశం, రాజు, లక్ష్మీ సంగీత, వీరేశం, ముస్తఫా, శ్రీనివాస్, రాజు, వినోదు, మల్లేష్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ, బీసీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

అద్దె భవనంలో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లకు, బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలనే డిమాండ్‌తో సోమవారం కంగ్టిలో ప్రారంభమైన 'అధ్యయన మోటార్ సైకిల్ యాత్ర' మంగళవారం కంగ్టికి చేరుకున్నది. ఈ సందర్భంగా ఖేడ్‌లోని అన్ని సంక్షేమ గురుకులాలు సందర్శించి.. ఎస్సీ గురుకులంలో ముగింపు సభను నిర్వహించారు. ఈ యాత్ర ముగింపు సభకు ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ హాజరై మాట్లాడారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని గొప్పలు చెప్పి.. కనీసం విద్యారంగం అభివృద్ధి కోసం కూడా ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదన్నారు. సంక్షేమ హాస్టల్, ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలు అద్దె భవనంలో కొనసా గడంతో అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడు తున్నారన్నారు. కాబట్టి సొంత భవనాలు నిర్మించి ఈ సమ స్యలు పరిష్కరించాలన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే కస్తూర్బాల్లో కాస్మొటిక్ చార్జీలు ఇవ్వడం లేదని.. కనీసం భోజనం కూడా బాగా ఉండట్లేదన్నారు. నారాయణ ఖేడ్ బీసీ గురుకులంలో మరుగుదొడ్లు శుభ్రంగా లేక విద్యా ర్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బాత్రూం డోర్స్ విరగడంతో.. డోరు అడ్డుపెట్టుకునే దుస్థితి నెలకొన్న దన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. గురుకులాల్లో టీచింగ్, నాన్ టీచింగ్ వాళ్లను రెగ్యులర్ చేయాలని.. అదేవిధంగా సొంత భవనాలు నిర్మించిన గురు కులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు క్వాటర్స్ నిర్మించి ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబ ర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులకు ఆదుకోవాలన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దశల వారీగా ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, మాజీ అధ్యక్షులు నర్సింలు, అరుణ్, డివిజన్ అధ్యక్షులు స్వరాజ్, నాయకులు శ్రీకాంత్, భాస్కర్, సుమన్, జాన్సన్, నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



గద్దర్ మృతికి సంతాపం

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మునిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరేందర్‌గౌడ్ తన అనుచరులతో కలిసి మంగళవారం గద్దర్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఐదు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గద్దర్ ప్రజా గాయకుడు, ఉద్యమకారుడు అని.. తన గానంతో తెలంగాణలోని ప్రతీ ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. లాల్ సలాం జోహార్ గద్దర్ అంటూ నినాదాలు చేశారు.

మున్సిపాల్టీలోని 519 కుటుంబాలకూ దళితబంధు ఇవ్వాలి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీలో ఉన్న 519 కుటుంబాలకూ దళిత బంధు ఇవ్వాలని పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ప్రెసిడెంట్ జైపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమంలో పాల్గొని.. సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ ధర్నాను పోలీసులు అడ్డుకొని కాట శ్రీనివాస్ గౌడ్‌ని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కేసీఆర్ దళిత ద్రోహి అని అన్నారు. మండలంలో 519 కుటుంబాలు ఉంటే బీఆర్ఎస్ పార్టీ నాయకుల అనుచరులకు చెందిన కేవలం 75 మందికి మాత్రమే దళితబంధు ఇవ్వడం చాలా బాధాకరమన్నారు. దళితులందరికీ దళిత బంధు ఇచ్చేవరకు నిరసన కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, మండల ప్రెసిడెంట్స్ కృష్ణ, నర్సింగ్‌రావు, సుధాకర్ గౌడ్, అశోక్ ముదిరాజ్, ఎంపీపీ రవీందర్‌గౌడ్, మాజీ అధ్య క్షుడువీరా రెడ్డి, శ్యామ్‌రావు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి



నవతెలంగాణ-కొండాపూర్

గాలికుంటు వ్యాధి నివారణ కోసం పశువులకు టీకాలు వేయించాలని కొండాపూర్ పశువైద్యాధికారి సంతోష్ రెడ్డి, వెటర్నరీ లివెస్టాక్ ఆఫీసర్ వెంకటరమణ రెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మంగళవారం వివరించారు. వర్షాకాలంలో పశువులకు తప్పకుండా టీకాలు వేయించాలని, గాలి కుంట వ్యాధి నివారణ టీకాలతోపాటు నత్తల నివారణ మందులు కూడా వేయించాలన్నారు. ఈ సందర్భంగా 08 ఆవులకు, 109 గేదెలకు టీకాలు కూడా వేయించినట్టు చెప్పారు. కార్యక్రమంలో గోపాల మిత్ర మల్లేష్, రైతుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్

3

నవతెలంగాణ

బుధవారం 09 ఆగస్టు 2023



పసుపులేరు నుంచి ఇసుక తరలింపు

ట్రాక్టర్‌ను పట్టుకున్న రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ-మెదక్

పసుపులేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. మెదక్ తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ - మంబోజిపల్లి సరిహద్దులో గల పసుపులేరు వాగు నుంచి నిత్యం ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్టు వచ్చిన సమాచారం మేరకు తనిఖీ చేశామన్నారు. ఈ క్రమంలో వాగులో నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్టు తెలిపారు ఇసుక ట్రాక్టర్‌ను స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి తరలించి రూ.5 వేలు జరిమానా విధించినట్లు చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శివాయపల్లి ఉపసర్పంచ్ మృతి.. నివాళ్లర్పించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

మండల పరిధిలోని శివాయపల్లి గ్రామ ఉపసర్పంచ్ కే.భాగయ్య(60) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలిసి.. నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శివాయపల్లి గ్రామానికి వెళ్లి భాగయ్య భౌతిక కాయానికి నివాళ్లర్పించారు. అతని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట పెద్దశంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలా ధ్యక్షులు మురళి పంతులు, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, సర్పంచ్ నరేష్, కోఆప్షన్ సభ్యులు యాదులు, నాయకులు రమేష్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అలాగే కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విగ్రాం శ్రీనివాస్ గౌడ్ భాగయ్య అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు సంతాపం తెలుపుతూ ధైర్యం చెప్పారు.



మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

మహిళ సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు తీసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఐకెపి అడిషనల్ డీఆర్డీఓ భీమయ్య అన్నారు. మంగళవారం పెద్ద శంకరంపేటలోని స్త్రీ శక్తి భవనంలో అల్లాదుర్గం, రేగోడు, పెద్దశంకరంపేట్, టేక్మాల్ మండలాలకు సంబంధించి నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహిళలు తమ లక్ష్యాలను ఏర్పరచుకొని జీవనోపాధికి అవకాశాలు పెంపొందించుకోవాలని సూచించారు. చిన్నచిన్న వ్యాపారాల ద్వారా మహిళల జీవనోపాధి మెరుగుపడుతుందని తద్వారా ఆర్థికంగా ఎదగవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో డీపీఎం ఎస్ ప్రకాష్ మోహన్, కెనడి వెంకట్ రాము డీఎంజీ నాగరాజు, దత్తు, రాజు నాయక్, ఏపీఎంలు గోపాల్, సంగీత, నాగరాజు, రామ కృష్ణ, శ్రీనిధి, పిఎం గంగారాం, మేనేజర్ పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా వినోద్ నాయక్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కొల్చారం

ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వినోద్ నాయక్ జన్మదిన వేడుకలు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో మంగళవారం ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో వినోద్‌ను సత్కరించి కేక్‌కట్ చేశారు. పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేటలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి హాజరై మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈనెల 10న మెదక్ పట్టణంలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్‌ల కోసం బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ప్రచార కమిటీ బీసీ నాయకులు ఈటెల రాజేందర్ హాజరవుతురన్నారు. కాబట్టి కార్యకర్తలు, ఇండ్లు లేని నిరుపేదలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుల అనుపాటి రాజిరెడ్డి, సిహెచ్ చంద్రశేఖర్, కుమార్, ధర్మారెడ్డి, గజం రాజు, ప్రణయ్ కుమార్, రేగుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ

నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో పోరాటాల ముద్దుబిడ్డ, చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు మంగళవారం స్థానిక సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, రజక సంఘం సభ్యులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు రవి, నాయకులు సత్యనారాయణ, చాకలి రవి, తలారి లింగం, రజక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మాజీ సర్పంచ్, గ్రామ పురోహితుడికి ఎంపీపీ నివాళ్లు

నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలోని మాజీ సర్పంచ్, గ్రామ పురోహితుడు రామనాథ శర్మ పంతులు సోమవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మంగళవారం రామనాథ శర్మ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన మురాడి రాములు మృతి చెందగా.. ఆయన కుటుంబీకులను పరామర్శించి రూ.5000 సాయాన్ని అందజేశారు. అలాగే గ్రామ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కొల్చారం

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన పోతంశెట్టిపల్లి చౌరస్తా లోని మెదక్- హైదరాబాద్ జాతీయ రహదారి ఆర్ఆర్ ధాబా సమీపంలో మంగళవారం రాత్రి జరిగింది. కొల్చారం ఏఎస్ఐ తార సింగ్ కథనం మేరకు చిన్న ఘణపూర్ గ్రామానికి చెందిన నజీర్ అనే యువకుడు మంగళవారం సాయంత్రం మెదక్ నుంచి స్వగ్రామానికి తిరిగి వెళ్తున్నాడు. ఈ క్రమంలోనే ఏడుపాయలు టీ జంక్షన్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో నజీర్ తలకు తీవ్ర గాయమైంది. సుమారు అరగంట సేపు 108 కోసం వేచి చూసినప్పటికీ .. రాక పోవడంతో స్థానికులు ఆటోలో మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

దళితబంధు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలి



నవతెలంగాణ-మెదక్

రెండో దశ దళితబంధు పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం వీడియో కాన్ఫిరెన్స్ సమావేశ మందిరంలో తహశీల్దార్లు, మండల పరిషత్ అధికారులతో రెండవ దశ దళితబంధు పథకం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రెండో దశ దళితబంధు పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. అన్ని ఎస్సీ కుటుంబాలకు వారి ఎంపిక ప్రకారం (బ్యాంక్ లోన్ లింకేజీ లేకుండా) తగిన ఆదాయాన్ని పెంచే స్వయం సహాయక వ్యాపారాన్ని స్థాపించడానికి 100 శాతం గ్రాంట్, సబ్సిడీగా ప్రతి ఎస్సీ కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఒకేసారి మూలధన సాయం అందించబడుతుందన్నారు. నర్సాపూర్ నియోజవర్గాల్లో రెండో దశ దళితబంధు పథకం లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేయాలని క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో ఒక్కరోజు ముందు టాం టాం చేయాలన్నారు. గ్రామ దళిత వాడలో సర్వేపూర్తి చేసి, జనాభా ప్రాదిపదికన అందరికీ లబ్ది చేకూరేలా సర్వే నిర్వహించాలన్నారు. గ్రామంలోని దళిత వికలాంగులకు మొదటి ప్రాధ్యాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ లబ్దిదారులను ఎంపిక చేసి గ్రామ పంచాయతీ నోటీస్ బోర్డులో పెట్టాలన్నారు. ఒక గ్రామంలోని యూనిట్స్ వారీగా దళిత బంధు లబ్దిదారులను డ్రా ద్వారా ఎంపిక చేయాలన్నారు. రెండో దశ దళిత బంధు పథకంలో లబ్దిపొందని వారికి మలిదశ పొందే అవకాశం ఉందని, దళిత బంధు పథకం ప్రభుత్వం నిరంతర కార్యక్రమన్నారు. అందోల్, నారాయణఖేడ్, మెదక్ నియోజక వర్గాలలో దళిత బంధు పథకం కింద లబ్ధిదారుల ఎంపికైన లబ్దిదారులకు అవగాహన సదస్సులను ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, జడ్పీసీఈఓ శైలేష్, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి, మున్సిపల్ కమీషనర్ జానకీరామ్ సాగర్ , తహశీల్దర్లు, మండల పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామపంచాయతీగా కాసింపూర్‌తాండా

- స్వీట్లు తినిపించుకుంటూ ఆనందం వ్యక్తం చేసిన తాండావాసులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రజాక్‌పల్లి పంచాయతీ పరిధిలో గల కాసింపూంతాండాను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడంతో తాండావాసులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం చేసి.. స్వీట్లు తినిపించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంజారాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నదని.. తాండాల అభివృద్ధి కోసం నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తున్నదని ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు అన్నారు. కాసింపూర్ తాండాను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటుచేసినందుకు ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కల్వకుంట పీఏసీఎస్ చైర్మెన్ అండకొండ రెడ్డి మాట్లాడుతూ.. జనాభా తక్కువ ఉన్నప్పటికీ తాండావాసుల కష్టాలను తెలుసుకొని ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నూతన పంచాయతీలుగా ఏర్పాటు చేస్తే తాండాలు అభివృద్ధి చెందుతాయనే ఉద్దేశంతో ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యేకు ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ పద్మా దేవేందర్‌రెడ్డినే గెలిపించుకోవడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట పీఏసీఎస్ చైర్మెన్ పప్పుల బాపిరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ సంపత్, మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి రంజిత్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ధరావత్ రామచందర్, చల్మెడ ఎంపీటీసీ బాల్రెడ్డి, బీఆర్ఎస్ నిజాంపేట గ్రామాధ్యక్షులు చలిమేటి నాగరాజు, సొసైటీ డైరెక్టర్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీనవర్గాలకు అండగా కాంగ్రెస్



నవతెలంగాణ-పాపన్నపేట

బడుగు, బలహీనవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని.. ఎస్సీ, ఎస్టీలను గుండెల్లో పెట్టుకోని చూసుకుంటున్నదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోని రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. మెదక్ ఆత్మగౌరవ యాత్రలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి పనులను మంగళవారం వివరంగా తెలియజేశారు. మెదక్ నియోజక వర్గంలోని పాపన్నపేట మండలంలోని అన్నారం గ్రామంలో నిర్వహించిన ఇంటి ఇంటికి కాంగ్రెస్ కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేస్తామన్నారు. అదేవిధంగా ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్‌ను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, పల్లె రాంచందర్ గౌడ్, సతీష్, శ్రీకాంత్ రెడ్డి, రమేష్ ప్రేమ్ కుమార్, సత్యనారాయణ, బషీర్, గఫర్, సల్మాన్ రాజు, ఇస్మాయిల్, దాస్, సలీం, సంతోష్, నసిర్, ఇతరులు పాల్గొన్నారు.

గద్దర్‌కు ఘన నివాళ్లు..



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ప్రజా గాయకుడు, జననాట్యమండలి వ్యవస్థాపకులు, కవి గద్దర్ చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా నిజాంపేట మండల మాల మహానాడు అధ్యక్షుడు బండారి చంద్రయ్య మాట్లాడుతూ.. గద్దర్ ఉన్నత చదువులు చదివి ఇంజనీరింగ్ చేసి కూడా ఉద్యోగం చేయకుండా.. పేద ప్రజల కోసం గలమెత్తి ఆటాపాటతో చైతన్య పరిచారన్నారు. ఆర్థికంగా వెనుకబడిన జాతుల కోసం, అణగారిన వర్గాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా పోరాటాలు చేశాడన్నారు. ఆయన లేని లోటు ఎవరు పూడ్చలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాబు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సంపత్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు చలివేటి నాగరాజు, నూర్ భాషా అధ్యక్షుడు అబ్దుల్ పాషా, ఆముదరాజు, పప్పుల సిద్ధిరాంరెడ్డి, ఎల్ రాములు, రైతు సమన్వయ సమితి సభ్యులు కొమ్మాట చంద్రయ్య, బండారి ఎల్లయ్య, పంపరి నగేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సురేష్ శెట్కార్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ శెట్కార్ జన్మదిన వేడుకలను పెద్దశంకరంపేటలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జనార్దన్, మూసాపేట సర్పంచ్ అంజిరెడ్డి, నాయకులు గంగారెడ్డి, రామచందర్, వసీం సాయిలు, రాందాస్, మల్లేశం, ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు



నవతెలంగాణ-చేగుంట

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి... యేటా రెండు లక్షల ఉద్యోగాలను ఇస్తుందని పార్టీ మండలాధ్యక్షుడు వడ్ల నవీన్ అన్నారు. చేగుంట మండలంలోని పెద్ద శివనూర్ గ్రామంలో మంగళవారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించి.. అధ్యక్షులు ఉపాధ్యక్షులకు నియామక పత్రాన్ని అందజేశారు. గ్రామ అధ్యక్షుడిగా ముదం నాగరాజు, ఉపాధ్యక్షులుగా ఎర్ర సిద్ధ రాములు, జనరల్ సెక్రెటరీగా తలరి కుమార్, గ్రామ మహిళ అధ్యక్షురాలుగా బండారి యాదమ్మ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, నాయకులు కాశ బోయిన మహేష్, మద్దు రి రాజు, గ్రామ సీనియర్ నాయకులు అన్నం సిద్ధిరాములు, అప్పల సురేందర్ ,నాగబాబు ,దుర్గయ్య ,రామచంద్రం, గ్రామ యువత అధ్యక్షులు అప్పల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా స్టాలిన్



నవతెలంగాణ-చేగుంట

మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా స్టాలిన్ నర్సింలు ఎన్నికయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని చేగుంట పట్టణ కేంద్రంలో మంగళవారం మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగార్ల గోవర్ధన్ అందజేశారు. ఈ ఎన్నిక దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిందన్నారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు మాట్లాడుతూ రెండో సారి అధ్యక్ష పదవిని కట్టబెట్టినందుకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఏ పిలుపు నిచ్చిన ముందంజలో ఉండి పదవికి న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ దళిత కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరిగారి ప్రీతం, మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను పెంచి వన సంపదను కాపాడాలి



నవతెలంగాణ-కొల్చారం

మొక్కలను పెంచి వన సంపదను కాపాడాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. మండలంలోని వెంకటాపూర్, చిన్నఘణపూర్ గ్రామ శివారులోని సంపద వనాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించి మొక్కలకు నీరు పోశారు. అనంతరం మన ఊరు మన బడి కింద ఎంపికైన కొల్చారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఆంగ్ల బోధన చేస్తున్న ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని డిఈఓ రాధాకృష్ణతో కలిసి సమీక్ష చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఆగస్టు 15న ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 750 మొక్కలు నాటేందుకు కృషి చేయాలని తెలిపారు. అంతకు ముందు కొల్చారంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. కలెక్టర్ వెంట డిఆర్డీవో శ్రీనివాస్ జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, ఈఇ ఇరిగేషన్ శ్రీనివాస్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మనోజ్, పంచాయతీ రాజ్ ఈఈ సత్యనారాయణ రెడ్డి, ఇంచార్జి తహశీల్దార్ కిషోర్, ఎంపీడీవో గణేష్ రెడ్డి, వ్యవసాయధికారి స్వేత కుమారి, ఏపీవో మహిపాల్ రెడ్డి, ఎంఈఓ నీలకంఠం, పంచాయతీ రాజ్ ఏఈ ఇర్ఫాన్, సర్పంచులు ఇందిరా ప్రియదర్శిని సందీప్, కరెంటు ఉమా రాజాగౌడ్, నెల్లి కిష్టయ్య, నర్సింహులు తదితరులున్నారు.

తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులకు అండగా అనిల్‌కుమార్



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల కేంద్రానికి చెందిన హేమలత, మహేష్ దంపతులు ఆర్థిక ఇబ్బందులతో ఇటీవలే ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్ మంగళవారం మాసాయిపేటకు చేరుకుని తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులను పరామర్శించారు. వారి నాయనమ్మ, తాతలను ఓదార్చారు. ఆ పిల్లల భవిష్యత్ కోసం ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు కోల్పోయిన ముగ్గురు పిల్లలకు అండగా తాను ఉంటానని.. చదువుకోడానికి అయ్యే ఖర్చులు తానే భరిస్తానన్నారు. అధైర్య పడకుండా ఉండాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడంతో ఆత్మహత్యలు పెరిగాయన్నారు. నీళ్ల, నిధులు, నియామకాలు అనే నినాదంతో గెలుపొంది.. ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మారుమూల ప్రాంతాల్లో రోడ్లన్నీ గుంతలతో కంకర తేలి దర్శనమిస్తున్నాయన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులే ఇప్పుడు కనిపిస్తున్నాయన్నారు. అంతకు ముందు రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఆయన్ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ అధికార ప్రతినిధి అంజనేయులు గౌడ్, సోమన్న గారి రవీందర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు మహేష్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేపటి తపస్ ధర్నాను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మెదక్

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తపస్ ఆధ్వర్యంలో రేపు(గురువారం) తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జిడ్డి ఎల్లం పిలుపునిచ్చారు. మెదక్ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తపస్ ఉపాధ్యాయ ఉద్యమ జాగరణ కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్లం మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలైన సీపీఎస్ రద్దు, జీవో 317 బాధితులకు న్యాయం, పిఆర్సి కమిటీ ఏర్పాటు, భాషా పండితుల, పీఈటీల ఉన్నతీకరణ, మోడల్ స్కూల్ అధ్యాపకుల సమస్యల సాధన, కేజీబీవీ ఉద్యోగుల, గురుకుల పాఠశాల అధ్యాపకుల మొదలైన సమస్యల సాధనకు రేపు మెదక్ జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే తపస్ ధర్నాకు జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మెదక్ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సింలు, మధుమోహన్, ఉపాధ్యాయులు వెంకటేష్, వీరేందర్, ఓంకార్ పాల్గొన్నారు.

ముర్రుపాలే బిడ్డకు మొదటి టీకా



నవతెలంగాణ-చేగుంట

బాటిల్ పాలు తాగే పిల్లలకు విరోచనాలు ఎక్కువ అవుతాయని, ముర్రుపాలు బిడ్డకు మొట్టమొదటి టీకా అవుతుందని ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ఎంపీడీవో ఆనంద మేరీలు అన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రామయంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అన్నప్రాసన, సామూహిక సీమంతాలు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 50 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతం, 25 మందికి పిల్లలకు అన్నప్రాసన ప్రాజెక్ట్ సిడిపిఓ స్వరూపతో కలిసి నిర్వహించారు. అనంతరం వారిని సిబ్బంది శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణీ దశలో తీసుకునే ఆహారం పిల్లల ఎదుగుదల మీద ఆధారపడి ఉంటుందని, ప్రతి పుట్టే బిడ్డ మూడు కేజీల వరకు ఉండాలన్నారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు మొట్టమొదటి టీకా అవుతుందని, బిడ్డకు రెండేండ్ల వరకు తల్లిపాలు ఇవ్వాలని, దీనివల్ల రొమ్ము క్యాన్సర్ నివారించవచ్చన్నారు. తల్లులు పౌష్టికాహారం తీసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా పుడతారని, తల్లి గర్భంలో బేబీ ఉన్నప్పుడు ఎటువంటి ఆలోచనలు చేయకుండా, చాలా సంతోషంగా ఉండాలన్నారు. ప్రెగ్నెన్సీ విషయంలో ఆడవాళ్లు కోపతాపాలకు పోవద్దని, పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇచ్చేటప్పుడు సంతోషంగా ఇవ్వాలన్నారు. తల్లిపాలు పిల్లలకు డెవలప్మెంట్ హెల్తీగా ఉంటుందన్నారు. గర్భిణీ స్త్రీలకు, తల్లులకు అంగన్వాడి సెంటర్లలో గుడ్లు, పాలు, అంగన్వాడీ సెంటర్లలో మంచి ఆహారం అందించబడుతుందని, అలాగే ప్రతి ఒక్కరూ మంచి ఆహార పోషకాలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, పప్పులు, పండ్లు, పాలు, వీటితోపాటు బలమైన పదార్థాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి, సిడిపిఓ స్వరూప, సూపర్వైజర్ లు షైనీ సువర్ణ, శ్యామల, ఆఫీస్ సిబ్బంది రజిత సుధా ప్రియ, ఓషన్ అభియాన్ కోఆర్డినేటర్ శోభారాణి, వివిధ గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలను ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందిస్తున్న ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్ద శంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పేట పీహెచ్సీకి మంజూరైన 102 వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. 102 సేవల ద్వారా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు 102 సేవలను సద్వినియం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ ఎస్సై బాలరాజ్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు మండల వైద్యాధికారులు వికాస్, వేదశ్రీ, రజిని, ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్, పున్నయ్య, పిహెచ్‌సి సిబ్బంది సాయిలు, వెంకటేశం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం

నవ తెలంగాణ- గజ్వేల్



గజ్వేల్‌లో మంగళవారం క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా అంగడిపేట్ హనుమాన్ దేవాలయం వద్ద గల మహాత్మాగాంధీ విగ్రహానికి లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ప్రధాన కార్యదర్శి అజయ్ విరూపాక్ష మాట్లాడారు. నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు, లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ నాగేందర్,లయన్ సంతోష్ లయన్ గుడాల శేఖర్ పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణంలోనే గ్రామ పంచాయతీ భవనం నిర్మించాలి

నవతెలంగాణ ములుగు



మండల పరిధిలోని తునికి బొల్లారం ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడాల గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం స్థలం ఎంపికలో నేటికీ కూడా స్పష్టత రాలేదు. సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామస్తులు నిర్ణయం తీసుకున్న చోటే నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మిస్తామని తెలిపారు. ఉప సర్పంచ్ తో సహా యువకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో క్రీడా ప్రాంగణంలోని గ్రామపంచాయతీ భవనం నిర్మించాలని సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామ యువత మాట్లాడుతూ క్రీడా ప్రాంగణం వద్ద నిర్మిస్తేనే అందరికీ అందుబాటులో ఉంటుందని వారు సర్పంచ్ ఏఈలకు వివరించారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె





నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం 34వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ నాయకులు దేవులపల్లి రాజమౌళి మాట్లాడుతూ జేఏసీ రాష్ట్ర నాయకుల నుండి వచ్చే పిలుపు మేరకు కార్మికుల అందరం కట్టుబడి ఉన్నామని కార్మికులందరికీ తెలియజేశారు. ఇప్పటికైనా సంబంధిత మంత్రి మన ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా చర్చలు జరిపి మా న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని కోరారు. మండల ఉపాధ్యక్షులు పిల్లి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి చిట్యాల కనకయ్య, కార్యదర్శి బిల్లా బాలయ్య, జీడి కంటి కనుకవ్వ, అంకని పరశురాములు, కిషన్, కలవ్వ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 35వ రోజుకు చేరుకుంది. మంగళవారం గజ్వేల్ ఐఓసీ కార్యాలయం వద్ద గజ్వేల్ మండలం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో సీఐటీయూ సిద్దిపేట జిల్లా నాయకులు వెంకటచారి పాల్గొని మాట్లాడారు. నిత్యం గ్రామాలలో కార్మికులు చెత్తాచెదారం మలినాలు ఎత్తిపోస్తున్నారన్నారు. గత నెల రోజుల నుండి కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ తమ సమస్యలు పరిష్కరించాలని జీతాలు పెంచాలని అడుగుతుంటే జీతాలు పెంచాలంటే ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు అధిక శాతం అట్టడుగు వర్గాల వారే అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి యూనియన్ నాయకులను చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి బెజగామ స్వామి, నాంపల్లి, నాగరాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దళితులకు న్యాయం



నవ తెలంగాణ - సిద్దిపేట

కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దళితులకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండపాక విజయకుమార్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం సిద్దిపేటలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఓట్ల కొరకే దళిత సోదరులని వాడుకుంటున్నారని అన్నారు. దళిత బంధు పేరుతో దళిత సోదరులని మోసం చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని గద్దింపడానికి ఏకం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటులో దళితుల పాత్ర క్రియాశీలకంగా ఉండబోతుందన్నారు. ఈ బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారన్న మాట వాస్తవమన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయటం కోసమే మండల కమిటీలు వేస్తున్నామని అని అన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రీతం ఆదేశాల మేరకు సిద్దిపేట రూరల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా బందెల కనకయ్యను , సిద్దిపేట అర్బన్ ఎస్సీ సెల్ మండల్ అధ్యక్షునిగా కొత్తూరు నరహరి లను నియమిస్తూ, వారికి నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషర్మెన్ కాంగ్రెస్ కార్యదర్శి గౌటి బాబేష్ , మాజీ సర్పంచ్ గుర్రం అంజిరెడ్డి రెడ్డి , సిద్దిపేట రూరల్ కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, నారాయణరావుపేట కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజేశం గౌడ్, నాయకులు పద్మా రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అరవింద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీ షెడ్యూల్ విడుదల చేయాలి

నవ తెలంగాణ - సిద్దిపేట



ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీ షెడ్యూలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు జీ తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతులలో ఉపాధ్యా యుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 8 సంవత్సరాల నుండి ప్రమోషన్లు లేక, ఐదు సంవత్సరాల నుండి ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టక విద్యారంగం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్ ను విడుదల చేయాలని కోరారు. జులై ఒకటి నుండి పిఆర్సి అమలు చేస్తూ వెంటనే కమిషన్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఐ ఆర్ వెంటనే ప్రకటించాలన్నారు. ఖాళీలుగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్ని ప్రమోషన్ల ద్వారా భర్తీ చేసి, విద్యారంగ అభివృద్ధికి తోడ్పడాలన్నారు . పది వేల ఎస్ జి టీ పోస్టులను , పండిట్ పోస్టులను అప్ గ్రేడ్ చేస్తూ పాఠశాలకు కేటాయించాలన్నారు. ఎస్ జీటి ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ కల్పించాలన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని కోరారు . ప్రభుత్వ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ప్రాథమిక పాఠశాలల విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. హెచ్ఎం వెంకటేశం ,టి పి టి ఎఫ్ సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వచన కవిత్వం శ్వాసగా జీవించిన కవి కనపర్తి

నవ తెలంగాణ - సిద్దిపేట



సాహిత్యంలో విశేషకృషి చేస్తూ, వచన కవిత్వం శ్వాసగా జీవించిన కవి కనపర్తి రామచంద్రాచార్యులు అని బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం అన్నారు. కనపర్తి జయంతి సందర్భంగా సిద్దిపేటలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిలోని ప్రతి వస్తువును తన రచనల ద్వారా మెల్కోలిపిన కవి కనపర్తి అని అన్నారు. సుమారు 48 పుస్తకాలు ప్రచురించారని, కనపర్తి రచనలు ప్రస్తుతం ఇంటర్మీడియట్ తెలుగు పాఠ్యపుస్తకంలో ఉన్నాయన్నారు. వలు భాషల్లో ప్రావీణ్యం ఉన్న కనపర్తి రచనలు సమాజ చైతన్యానికి ఎంతగానో దోహదపడ్డాయన్నారు. కనపర్తి వచన కవిత్వంపై కవయిత్రి దాసోజు పద్మావతి పరిశోధన చేసి డాక్టర్ పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట కవులు బస్వ రాజ్ కుమార్, కోణం పర్శరాములు, శ్రీచరణ్ సాయిదాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అడిషినల్ డీసీపీ

నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్



సిద్దిపేట జిల్లాకు నూతన అడిషనల్ డిసిపి(అడ్మిన్)గా నియమితులైన శ్రీనివాసరావు మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందజేశారు.

సీఐని సన్మానించిన రైస్ మిల్లర్స్ ఓనర్స్

నవతెలంగాణ-చేర్యాల



ఇటీవల అవార్డు అందుకున్న చేర్యాల సీఐ పి.సత్యనారాయణ రెడ్డిని మంగళవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని వైశ్య భవన్‌లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రైస్ మిల్లర్స్ గౌరవ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశం, అధ్యక్షులు జిల్లా రాజేశం,ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, కోశాధికారి బుక్క రాజు, బాసెట్టి బుచ్చి రాములు, యాంసాని లక్ష్మణ్, గంప రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా సీఎంఆర్ఎఫ్


నవ తెలంగాణ-దుబ్బాక



ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 18 వ వార్డుకు చెందిన మారోజు జగదీశ్వరి కి మంజూరైన రూ.17 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం అందజేశారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,18 వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు తుమ్మ భానుచందర్, గోనె మధు,పలువురున్నారు.

గద్దర్ మృతి బాధాకరం

నవతెలంగాణ-తొగుట



ఉద్యమమే ఊపిరిగా ముందుకు సాగుతున్న గద్దర్ మృతి బాధాకరమని ఏఎంసి చైర్మన్ దోమల కొమురయ్య అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని కాన్గల్ గ్రామంలో వివిధ పార్టీల నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ఉద్యమాలు చేసిన చరిత్ర గద్దర్ కు ఉందన్నారు.ముఖ్యంగా తొలి,మలి దశ ఉద్యమాలు ఊపిరి పోసిన గాన కోకిల గద్దర్ అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు ముడికే స్వామి యాదవ్, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ఎంపీపీ మాలోతి లక్ష్మి బీలు నాయక్, జడ్పిటిసి భూక్యమంగ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెసరు సాంబరాజు ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బీలు నాయక్ అక్కన్నపేట పట్టణ అధ్యక్షులు నక్కరాజు, నాయకులు జాగిరి రవీందర్, సాయిలు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

కొండపాక తహసీల్దారుగా శ్రీనివాస్

నవతెలంగాణ కొండపాక



కొండపాక తహసీల్దారుగా చల్లా శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ రామేశ్వర్ కలెక్టరేట్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. మూడు రోజులపాటు డిప్యూటీ తహసీల్దార్ నీలిమ ఇంచార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా నుంచి వచ్చిన శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ నీలిమ ఆధ్వర్యంలో సిబ్బంది బాధ్యతలు తీసుకున్న కొత్త తహసీల్దార్‌కు స్వాగతం పలికారు.

తహసీల్దార్ అనంతరెడ్డి బాధ్యతల స్వీకరణ

నవ తెలంగాణ-మద్దూరు



మద్దూరు తహసీల్దార్‌గా వి.అనంతరెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి తహసీల్దార్ శ్రీనివాస్ కొండపాక మండలానికి బదిలీపై వెళ్లడంతో కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న అనంతరెడ్డి ఇక్కడికి వచ్చారు. కార్యక్రమంలో ఆర్ ఐ రమేష్,సీనియర్ అసిస్టెంట్ బొల్లి యాదగిరి, జూనియర్ అసిస్టెంట్ మౌనిక,తదితరులు ఉన్నారు

సీనియర్ జర్నలిస్టుకు మాతృవియోగం

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు సీనియర్ జర్నలిస్ట్ బీర్కూరి ఎల్లయ్య తల్లి బీర్కూరి ప్రసన్నవతి(75) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. మృతురాలి పార్థివ దేహానికి మద్దూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు



తొలిమెట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభం


నవ తెలంగాణ- గజ్వేల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల కోసం ఆరు రోజుల తొలిమెట్టు శిక్షణా కార్యక్రమాన్ని ప్రతి సబ్జెక్టుకు తెలుగు గణితం ఇంగ్లీష్కు రెండు రోజుల చొప్పున శిక్షణ కార్యక్రమాన్ని రెండవ తారీకు నుంచి ప్రజ్ఞాపూర్ బాలికల ఉన్నతపాఠశాలలో ప్రారంభించారు. మంగళవారం చివరి రోజు ఇంగ్లీషుతో శిక్షణ కార్యక్రమాన్ని ముగించారు. రిసోర్స్ పర్సన్స్ మదనాల శ్రీనివాస్, సుజాత అవగాహన కల్పించారు. సెక్టోరియల్ ఆఫీసర్ భాస్కర్ విచ్చేసి ఇంగ్లీష్ సులభంగా ఎలా బోధించలో, మెలకువలను తెలియజేశారు. ఎస్ ఓ భాస్కర్ చెప్పిన సూచనలు సలహాలతో ప్రతి ఉపాధ్యాయుడు సంతృప్తి పొందారు. మండల విద్యాధికారి సునీత, మండల నోడల్ ఆఫీసర్ కృష్ణ పాల్గొన్నారు.

నంగునూరు తహసీల్దార్‌గా అనిల్ కుమార్

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు తహసీల్దార్‌గా ఆర్.అనిల్‌కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం నుండి బదలీపై ఇక్కడకు వచ్చారు. ఇంతకు ముందు పని చేసిన తహసీల్దార్ దిలీప్ నాయక్ సిద్దిపేట అర్బన్ మండలానికి బదిలీ పై వెళ్లారు. నంగునూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు తహసీల్దార్ అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాగుల వీరారెడ్డి సహకారంతో అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బెదురు తిరుపతి, ఎస్ఎంసి చైర్మన్ పరకాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు డాకూరి భాస్కర్ రెడ్డి, వంగర మల్లారెడ్డి, బెదురు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

నవతెలంగాణ-చేర్యాల



క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాని ఏఐటీయూసీ బీటీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. చేర్యాల మండల కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో మంగళవారం ఈనెల 10న జరిగే కార్మిక మహాధర్నా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఈరి భూమయ్య, వెలుగల యాదగిరి, ఎండి. జహులామద్దీన్, గంగాధరబట్ల రామన్, వనారాసి నర్సింహులు, వానరాసి ఉప్పలమ్మ, ఈరు మల్లయ్య, తిగుల్ల కనకయ్య, గజ్జల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

నవ తెలంగాణ- గజ్వేల్



సొంత స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. అర్హులైన ప్రజలు దరఖాస్తులను సంబంధిత పత్రాలను జతపరిచి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో ఈనెల 10న సాయంత్రం 5 గంటలలోపు అందజేయాలన్నారు. దరఖాస్తు ఫారం, ఆహార భద్రత కార్డు అందజేయాలన్నారు. నివాస ధ్రువీకరణ ఓటర్ కార్డు లేదా ఆధార్ కార్డు, ఇంటి స్థలం ఉన్నట్టు ధ్రువీకరణ పత్రం అందజేయాలన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్

నవతెలంగాణ-అక్కన్నపేట



ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు దాటిన యువతి, యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ అందించడం జరుగుతుందని అక్కన్నపేట మండల బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ చిట్యాల సంపత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ కు దరఖాస్తు చేసుకునే వారు పదవ తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ తో పాటు రెండు ఫోటోలు అందించాలని కోరారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీలో ఈ అప్లికేషన్ ఫామ్ లను ఇవ్వాలని కోరారు. లేదంటే దీనికి ఇన్చార్జిగా ఉన్నటువంటి మాజీ బీఆర్ఎస్ అధ్యక్షులు మ్యాక నారాయణను సంప్రదించాలని అన్నారు. పూర్తి వివరాల కోసం 96663 42585కు కాల్ చేయాలని కోరారు.

రైల్వే బ్రిడ్జి పైనుంచి కింద పడిన వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ కొండపాక



కుకునూరుపల్లి వద్ద నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైనుంచి మోటార్ సైకిల్ అదుపుతప్పి కింద పడటంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం జరిగింది. సిద్దిపేట కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్‌లకు చెందిన మిడిదొడ్డి వెంకటేష్ మోటార్ సైకిల్‌పై గజ్వేల్ వైపు వెళుతున్నాడు. కుకునూరుపల్లి శివారులోని పోలీస్ స్టేషన్ వద్ద రైల్వే బ్రిడ్జి పైనుంచి అదుపుతప్పి కింద పడిపోయాడు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు వెంకటేష్ ను 108 అంబులెన్స్‌లో గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్నట్టు ఎస్ఐ పుష్పరాజ్ తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ- దుబ్బాక



దుబ్బాక మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన ఎం.సుజాత కు మంజూరైన రూ.78,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట సుజాత కుటుంబ సభ్యులకు అందజేశారు. జడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ఆర్థికంగా లేనివారికి, నిరుపేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు. మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మంద చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు కొత్త కిషన్ రెడ్డి,గన్నె భూమి రెడ్డి,శెట్టి కృష్ణంరాజు, 4 ,9వ వార్డుల కౌన్సిలర్లు ఇల్లందుల శ్రీనివాస్, బత్తుల స్వామి, రేకులకుంట మల్లన్న ఆలయ చైర్మన్ రొట్టె రమేష్ పలువురున్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

నవ తెలంగాణ దౌల్తాబాద్



మండలంలోని ముబారస్ పూర్ గ్రామంలో నిరుపేద కుటుంబంలకు చెందిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఆ గ్రామానికి చెందిన భను కు రూ.38 వేలు, సౌందర్యకు రూ.16 వేలు, స్వర్ణకు రూ.60 వేల చెక్కును దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి ఎంపీటీసీ తిరుపతి గ్రామ అధ్యక్షుడు వైకుంఠం పి ఏ సి యస్ లక్ష్మీన్ యాదగిరి నాయకులు రవి కిష్టయ్య యాదగిరి శ్రీనివాస్ నరేష్ ఆంజనేయులు రాములు ముత్యాలు పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో ఇంగ్లిష్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ కొండపాక

కొండపాక మోడల్ స్కూల్ కళాశాలలో హవర్స్ బేస్డ్‌పై పని చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ వన్నీసా తెలిపారు. ఇంగ్లీష్ పోస్టు ఖాళీ ఉందని దాని కోసం ఈనెల 11 లోపు మోడల్ స్కూల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంఏ ఇంగ్లీష్ బీఈడీ అర్హత కలిగిన వారు అర్హులని తెలిపారు.

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో స్వీపర్ పోస్టుల ఖాళీలు

నవతెలంగాణ ములుగు

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఒక స్వీపర్ పోస్టు ఖాళీ ఉన్నదని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అరుణ తెలిపారు. స్వీపర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాల్సిన వారు తునికి బొల్లారం కేజీబీవీ పాఠశాలలో ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. విద్యా అర్హత ఏడవ తరగతి పాసై ఉండాలని తెలిపారు. దరఖాస్తులకు ఆఖరి తేదీ ఆగస్టు 15వ వరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు

మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ కొండపాక



కొండపాక మండలం వెలికట్ట గ్రామానికి చెందిన నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే టి. నర్సారెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. కొండపాక, కుకునూరు పల్లి కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు లింగారావు శ్రీనివాసరెడ్డి కార్యకర్తలు ఉన్నారు.

తల్లిపాలపై అవగాహన

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ లక్ష్మి జడ్పిటిసి మంగ హాజరై తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, ఈ పాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జయమ్మ, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్స్ రేణుక, కవిత, నాగరాణి, హెల్త్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు స్పందన, విజయలక్ష్మి ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్ పాసులు

నవతెలంగాణ రాయపోల్



విద్యార్థులకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో ఆధ్వర్యంలో ఉచిత బస్సు పాసులు అందజేస్తున్నట్లు ఆరేపల్లి సర్పంచ్ కరుణాకర్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం ఆరేపల్లి విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, విలేజ్ బస్సు ఆఫీసర్ జయేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేతన ఒప్పంద చర్చలు సఫలం

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్, మిల్లు మేస్త్రీల మధ్య వేతనాల పెంపు విషయంలో మంగళవారం పట్టణ కేంద్రంలోని వైశ్య భవనంలో జరిగిన చర్చలు సఫలమైనట్లు యజమానులు, మేస్త్రీల యూనియన్ నాయకులు తెలిపారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే వేతన పెంపు ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. వేతన పెంపు వల్ల మిల్లు మేస్త్రీలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ చర్చలలో రైస్ మిల్లు ప్రతినిధులు వంగపల్లి వెంకటేశం, జిల్లా రాజేశం,బాశెట్టి బుచ్చి రాములు, నేతి నారాయణ, పి. సుధాకర్, రాజు, యాంసాని లక్ష్మణ్, సిఐటియు జిల్లా నాయకులు ఆముదాల మల్లారెడ్డి, దాసరి కళావతి, రాళ్ల బండి నాగరాజు, మిల్లు మేస్త్రీలు రాజు, పాక రాజు, దుర్గారెడ్డి, ప్రవీణ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే

నవ తెలంగాణ -దుబ్బాక



పురపాలిక శాఖ మంత్రి కేటీఆర్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆదేశాల మేరకు దుబ్బాక పురపాలిక పరిధిలోని అన్ని వార్డుల్లో మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని 18 వార్డులో పలువురు ఇళ్లలో కుండీల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడం జరిగిందన్నారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోనె మధు, 18 వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు తమ్మ భానుచందర్,ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.దిలీప్ కుమార్ పలువురున్నారు.

వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ జగదేవపూర్



పశువుల్లో కాలానుగుణంగా వచ్చే వ్యాధుల నివారణకు టీకాలను తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి శ్వేతా స్థానిక సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ అన్నారు. జగదేవపూర్ మండల పరిదిలోని ఇటిక్యాలలో మంగళవారం గాలికుంటు, లంపి స్కిన్ డిసీస్ నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో 130 నల్ల పశువులకు 46 తెల్ల పశువులకు టీకాలు వేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో వి. ఏ శ్రీనివాస్, ఓఎస్ హరిప్రసాద్, గోపాలమిత్ర కనక స్వామి పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన డీఈవో

నవతెలంగాణ-మర్కుక్



ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఆంగ్ల బోధన నైపుణ్యాలను పెంపొందించుటకు ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని డీఈవో శ్రీనివాస రెడ్డి సూచించారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్ లో మండల స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ ఉపాధ్యాయ శిక్షణ సమావేశాలను నిర్వహించారు. సమావేశాన్ని డిఈవో ఆకస్మికంగా సందర్శించారు. ఎఫ్ఎల్ఎన్ శిక్షణ విద్యార్థుల్లో రీడింగ్ అండ్ రెస్పాండింగ్ పెంపొందించడంలో గణితములో సమస్య సాధనలో ఉపాధ్యాయులకు ఉపయోగపడుతుందని, పకడ్బందీగా తరగతులలో అమలు చేయాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి డైనింగ్ రూంను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఉదయభాస్కర్ రెడ్డి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, మండల నోడల్ ఆఫీసర్ సుగుణాకర్, రిసోర్స్ పర్సన్స్ శ్రీధర్, దిలీప్, రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, విద్యాధర రెడ్డి, సిద్దయ్య వెంకటేశ్వర్లు, సిఆర్పి నాయక్ తదితరులున్నారు.

ఓపెన్ ప్లాట్లలో చెత్త వేయొద్దు

నవ తెలంగాణ - సిద్దిపేట



ఓపెన్ ప్లాట్లలో చెత్త వేయవద్దని మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు ప్రజలకు సూచించారు. పట్టణంలోని 29వ వార్డులో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, డా.శాంతి, స్థానిక వార్డు కౌన్సిలర్ మహ్మద్ అబ్దుల్ నజీర్‌తో కలిసి ఆయన మంగళవారం కలియతిరుగుతూ ఆరుబయట ఓపెన్ ప్లాట్లలో, మురికి కాలువలలో ఉన్న చెత్తను నడుస్తూ తొలగిస్తూ, ప్రజలకు అవగాహన కల్పించారు. నాగదేవత గుడిరోడ్‌లో గల మల్లన్న వైన్స్ షాపు ముందు నల్లా పైపులు పగిలి నీరు వృథాగా పోవడాన్ని గమనించిన వారు సంబంధిత అధికారులకు సమాచారాన్ని అందించారు. మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు.

పీఆర్సీతో పాటు ఐఆర్‌పై ప్రకటన పట్ల హర్షం

నవ తెలంగాణ - సిద్దిపేట



రాష్ట్రంలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు దేశం గర్వపడేలా పీఆర్సీతో పాటు పే స్కేలు పెంచుతామని అసెంబ్లీలో ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్‌కి, రాష్ట్ర ఆర్థిక , వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీశ్ రావుకి తెలంగాణ నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రంరెడ్డి హర్షం ప్రకటిస్తూ ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చెప్పని విధంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో మా ఉద్యోగులు చాలా బాగా పని చేస్తున్నారని తెలిపారు. తెలంగాణకు బ్రహ్మాండంగా ఆదాయ వనరులు సమకూరుస్తున్నారని తెలిపారు. ఆదాయంలో ఎంతో కొంత ఉద్యోగులకు కూడా ఇవ్వాలని ఉద్దేశంతో భవిష్యత్‌లో మంచి పీఆర్సీతో పాటు ఐఆర్ కూడా ప్రకటిస్తామని చెప్పడం కేవలం తెలంగాణ ముఖ్యమంత్రికే సాధ్యమన్నారు.

నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉండాలి

నవ తెలంగాణ మిరు దొడ్డి



నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చునని సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జనగామ సతీష్ అన్నారు. అన్ని రంగాల్లో నాయి బ్రాహ్మణులు రాణించాలని సూచించారు. అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో మంగళవారం మండల స్థాయి నాయి బ్రాహ్మణుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో నాయి బ్రాహ్మణుల జిల్లా అధ్యక్షుడు జనగామ సతీష్ పాల్గొని మాట్లాడారు. నాయి బ్రాహ్మణులు సంఘటితంగా లేకపోవడం వల్లే రాజకీయంగా ఆర్థికంగా ఎదగడం లేదన్నారు. ఒకరినొకరు గౌరవించుకోవడంతో పాటు ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. మండల అధ్యక్షుడుగా మంగలి సాయిలు, ఉపాధ్యక్షుడిగా బాలరాజు, కార్యదర్శిగా రాచమల్లు వినోద్, ప్రధాన కార్యదర్శిగా రాజలింగం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల సంఘం జిల్లా నాయకులు రాజు, స్వామి, నరసింహులు పలువురు పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-కోహెద



ప్రజా గాయకుడు గద్దర్ మృతి తెలంగాణకు తీరని లోటని న్యాయవాది జేరిపో తుల కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కల్లికోట రాహుల్, జేరిపోతుల మల్లేష్, పొన్నాల సంపత్, డి.ఐలయ్య, బోయిని దివాకర్, మురళి, బాబు, ప్రశాంత్, జి. ఇస్సాక్ పాల్గొన్నారు.

గృహలక్ష్మీ దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-కోహెద

గృహలక్ష్మి ద్వారా స్వంత ఇళ్లు నిర్మించుకునేందుకు రేపటిలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇళ్లు లేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షల ఆర్థికసాయం, వంద శాతం సబ్సీడీపై మంజూరు చేసి స్వంత ఇల్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కులం ధృవీకరణ, నివాస ధృవీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, వికలాంగులు సదరం సర్టిఫికెట్ పత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో మ్యాన్‌వల్‌గానే అందజేయాలన్నారు.



సాయిచంద్ సంస్మరణ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-రాయికోడ్

ఈనెల 15వ తారీఖున జోగిపేటలో నిర్వహించే 'సాయిచంద్ సంస్మరణ సభ'ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండ లాధ్యక్షులు బసవరాజ్ పాటిల్ పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించి మండల కేంద్రమైన రాయికోడ్‌లో మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బసవరాజ్ పాటిల్ మాట్లాడుతూ.. రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మెన్ సాయిచంద్ తన ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచార న్నారు. ఆయన అకాల మరణానికి చింతిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. 15వ తారీఖున మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్ధన్న పటేల్, జోగిపేట ఎంపీపీ బాలన్న, అందోల్ సీనియర్ నాయకులు మొగులన్న, ఆత్మ కమిటీ చైర్మన్ విట్టల్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, వరం వైస్ చైర్మెన్ తుకారం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మారుతి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని కంబలపల్లి గ్రామంలో ప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులకు హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విద్య సామగ్రి పంపిణీ పంపిణీ చేశారు. ఈ కార్యమంలో పంచాయతీ కార్యదర్శి నవిద్, ఎల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సభ్యులు మొరంగి పల్లి జైపాల్, ఎంపల్లి మోహన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగమేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు నగేష్, ఆర్ నర్సింలు, గ్రామ నగేష్, నాయకులు నర్సింలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



డ్రయినేజీ కాలువ మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

డ్రయినేజీ కాలువ మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని చాకలిబస్తీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తున్నదని కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్ళగా.. వెంటనే స్పందించిన కార్పొరేటర్ మిట్టు కుమార్ యాదవ్ మంగళవారం డివిజన్‌లోని చాకలి బస్తీలో ఆర్అండ్ బిడిఈ రవీందర్‌తో కలిసి దెబ్బతిన్న డ్రయినేజీ వ్యవస్థను పరిశీలించారు. సమస్యలను ఆర్ అండ్‌బి డీఈ రవీందర్‌కు వివరించారు. డ్రయినేజీ నీరు ఇండ్ల మధ్యలో ప్రవహించడంతో స్థానికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కార్పొరేటర్ వివరించారు. వెంటనే జెసిబి యంత్రాలతో డ్రయినేజీ లైన్‌ను ఆర్అండ్‌బి లైన్‌లో లింక్ చేసే పనులను చేపట్టారు. కొన్నేండ్ల నుంచి ఉన్న సమస్యను వివరించగానే స్పందించి తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టిన కార్పొరేటర్‌కు చాకలి బస్తీ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ఫిట్స్‌తో డీసీఎం డ్రైవర్ మృతి

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఫిట్స్‌తో డీసీఎం డ్రైవర్ మృతి చెందిన ఘటన పటాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మానగర్ పిట్లంకు చెందిన పల్లె రాజు డీసీఎం డ్రైవర్‌గా పని చేసుకుంటూ హైదరాబాదులోని శాలిబండలో ఉన్న సోదరుడి వద్ద ఉంటున్నాడు. కాగా పండ్ల లోడుతో చెన్నై వెళ్లిన రాజు తిరిగి సోమవారం రాత్రి వస్తుండగా.. 7 గంటల సమయంలో మండలంలోని ఇస్నాపూర్ వద్ద మంచినీళ్ల కోసం డీసీఎం దిగి వెళ్తుండగా ఫిట్స్‌తో కిందపడిపోయాడు. వెంటనే చూసిన లారీ క్లీనర్ ఆటోలో పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి అన్న సుభాష్ ఫిర్యాదు మేరకు ఎస్సై నాగేశ్వరరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భేల్‌లో ఐఎన్‌టీయూసీ మేనిఫెస్టో విడుదల



నవతెలంగాణ-రామచంద్రాపురం

ఈనెల 12న జరగబోయే భేల్ అధికార కార్మిక సంఘం ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం తన మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు రెహమాన్ మాట్లాడుతూ.. భేల్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు అందరికీ చక్రం గుర్తుకు ఓటు వేసి ఐఎన్టీయూసీ కార్మిక సంఘాన్ని గెలిపించాలని కోరారు. ఏండ్లుగా పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు అన్నివేళలా అండగా ఉంటూ వారి అభివృద్ధిని ఆకాంక్షిస్తున్న తమను ఆదరించాలన్నారు. కార్మికులకు చేయబోయే సౌలభ్యాల గురించి నేడు మేనిఫెస్టోను విడుదల చేస్తున్నామన్నారు. జాతీయ స్థాయిలో పేరున్న తమ సంఘానికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రామచంద్రాపురంలోని ఇసుకబావి ప్రాంతంలో భేల్ శివరేజ్ ప్లాంట్ వెనకాల ఉన్న బిహెచ్ఇఎల్‌కు చెందిన 30 ఎకరాల స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా భేల్ కార్మికుల కోసం కేటాయించాలని జాతీయ స్థాయి నుండి రాష్ట్రస్థాయి నాయకుల వరకు అందరిని సంప్రదిస్తున్నామన్నారు. త్వరలో ఆ స్థలం భేల్ కార్మికులకు దక్కేలా తప్పకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి, నాయకులు మోహన్ గౌడ్, జాషువా, కొండారెడ్డి, స్వామి, శ్రీరాములు, మహిపాల్ రెడ్డి, మల్లికా ర్జున్, గంగాధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టెన్ పాయింట్స్ అలవెన్స్‌ను ఉపసంహరించుకోవాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

టెన్ పాయింట్ అలవెన్స్‌లను పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేయడం అప్రజాస్వామికమని.. వెంటనే స్పౌజ్ ఉపాధ్యాయులకు కేటాయించిన 10 పాయింట్స్‌ను విరమించుకోవాలని నాన్‌స్పౌజ్ ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మర్వెల్లి పాఠశాలలో ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నాన్‌స్పౌజ్ ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాలో భార్యాభర్తలు ఇద్దరు ఉపాధ్యాయులై ఉండి ఒకే మండలంలో విధులు నిర్వహిం చినప్పుడు.. హెచ్ఆర్ బిల్లును తదితర అలవెన్స్‌లను ప్రభుత్వం చెల్లించేదన్నారు. ప్రస్తుతం జిల్లాలు విడిపోయి నప్పటికీ పట్టణ ప్రాంతాల్లో నివాసాలు ఏర్పరచుకొని ఇద్దరు ఒకే మండలంలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ స్పౌజ్ పేరిట 10 పాయింట్స్ అలవెన్స్ కేటాయించడంతో నాన్‌స్పౌజ్ ఉపాధ్యాయులకు అన్యాయం జరు గుతుందన్నారు. సింగిల్‌గా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తున్న ఉపాధ్యా యులందరూ ఏకతాటి పైకి వచ్చి వచ్చే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాన్‌స్పౌజ్ ఉపాధ్యాయుల తరపున ఎమ్మెల్సీగా పోటీ చేయించి గెలిపించు కు నేందుకు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో శ్రీదేవి, సరిత, నాగిరెడ్డి, నాజర్ పటేల్, జైపాల్. చంద్రశేఖర్, సరస్వతి, శివకుమార్, మ హేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వెంటనే 'డబుల్' ఇండ్లు కేటాయించాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

జిల్లాలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఇస్నాపూర్‌లో గల తన కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. 9 ఏండ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్విని యోగం చేస్తూ నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఏ ఒక్క పేదవారికి కేటాయించలేదని ఆరోపిం చారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు కేటాయించే వరకు పేదలకు అండగా ఉండి వారి పక్షాన పోరాడుతామన్నారు. బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఈనెల 10న మెదక్ పట్టణ కేంద్రంలో చేపట్టనున్న ధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, రాష్ట్ర, జిల్లా నాయకులు పాలొంటారని.. కాబట్టి



ఈ మహాధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవేందర్ గౌడ్, భారతి నగర్ డివిజన్ అధ్యక్షుడు మన్నె శ్రీకాంత్, పటాన్ చెరు పట్టణ అధ్యక్షుడు నాగ రాజు, పటాన్ చెరు మండల ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ రెడ్డి,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు జోగు ధన్ రాజ్, పటాన్ చెరు పట్టణ ప్రధాన కార్యదర్శి ఆదిత్య, యస్.ఆర్.కే యువసేన సభ్యులు శకిల్, బన్నీ గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' దరఖాస్తు తేదీని ఈనెల 30వ వరకు పొడగించాలి

నవతెలంగాణ-జహీరాబాద్

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కేవలం మూడు రోజులు మాత్రమే కేటాయించడం సరికాదని.. ఈనెల 30వరకు దరఖాస్తును గడువు తేదీని పెంచాలని సీపీఐ(ఎం) ఏరియా కమిటీ అధ్యక్షులు మహిపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ ఆధ్వ ర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని మంగళవారం అందజేశారు. అనంతరం మహిపాల్ మాట్లాడుతూ.. గృహలక్ష్మి పథకానికి ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలో అధికారులు స్పష్టంగా తెలపాలన్నారు. దరఖాస్తు ఫారం ఎక్కడ దొరుకుతుందో కూడా ప్రకటించకుండా ప్రజలను అయోమయాన్ని గురి చేయం సరికాదన్నారు. దరఖాస్తులకు మూడ్రోజుల సమయం కేటాయించడం ఏంటని.. తక్షణమే విధివిధానాలతో



పాటు ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి, ఎక్కడ దరఖాస్తు ఫారం దొరుకుతుందనే విషయాన్ని ప్రకటిస్తూ ఈనెల 30వ తేదీ వరకు దరఖాస్తు గడువును పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.పార్టీ నాయకులు సలీమోద్దీన్, బాల్‌రాజ్, రాజు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-జిన్నారం



ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిన్నారం మండల నూతన తహసీల్దార్ రవికుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన జిన్నారం మండల రెవెన్యూ కార్యాలయంలో మాట్లాడుతూ.. రెవెన్యూ సంబంధిత అంశాలపై చట్ట పరిధిలో ప్రజల, రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు తగిన పరిష్కారాలు తీసుకుంటామన్నారు.



పాఠశాలల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిది

నవతెలంగాణ-మునిపల్లి

పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదని మునిపల్లి మండల విద్యాధికారి దశరథ్ అన్నారు. మండలంలోని మల్లారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో కీర్తిశేషులు బస్వరాజు జ్ఞాపకార్థం ఆయన భార్య స్థానిక సర్పంచ్ శివజ్యోతి అందజేసిన స్పోర్ట్స్ యూనిఫామ్‌లను విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన దాత బాలరాజు పంపిణీ చేసిన టైబెల్టులను కూడా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా దశరథ్ మాటాడుతూ.. పాఠశాలలు బలోపేతం కావాలంటే దాతల సహకారం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివజ్యోతి ఉపసర్పంచ్ రాజు ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, కార్యదర్శి వీరేశం గ్రామస్తులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు రూ.10,000 ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

ఒడిశాకు చెందిన ప్రసాద్‌రావు(65) అనే వ్యక్తి గత 30 ఏండ్లుగా బొల్లారంలో నివసిస్తున్నాడు. అనారోగ్యంతో బాధపడు తున్న అతడు సోమవారం రాత్రి మృతి చెందాడు. పొట్ట కోసం వలస వచ్చిన ప్రసాదరావు మృతితో.. అతని కుటుంబం అనాథగా మారింది. కనీసం అంత్యక్రియలు చేయడానికి కూడా డబ్బులు లేక వారు ఇబ్బంది పడుతున్నారని బొల్లారం బీజేపీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డికి తెలిసింది. దీంతో ఆయన వెంటనే స్పందించి.. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల కోసం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఎవరికైతే పేదవాళ్లకు ఇబ్బంది ఉంటదో అక్కడ కులాలకు, మతాలకు పార్టీలకు అతీతంగా సాయం, సేవలు అందిస్తామన్నారు.



కేతకి హుండీ ఆదాయం రూ.19.94 లక్షలు

నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఉండి లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 55 రోజుల నుండి భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీ ఆదాయం రూ.19 లక్షల 94 వేల 739 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నీలా వెంకటేశం, ధర్మకర్తలు లక్ష్మయ్య, సంగమేశ్వర్, ఎండోమెంట్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.